## యాలాల పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు : జిల్లా ఎస్పీకోటిరెడ్డి

**ప్రభాతవార్త వికారబాద్ జిల్లా ప్రతినిధి :**
మంగళవారం రాత్రి సమయంలో యాలాల మండలంలోని దేవనూర్ గ్రామంలో బొయిలి శ్రీనివాసులు,మెట్ల నరేష్ గొడవ పడుతున్నారని శివ స్వామి మాల ధరించిన నరేందర్ ఆపడానికి ప్రయత్నించగా,అక్కడ గొడవలో ఉన్న మెట్లు నరేష్ ఆ శివ స్వామి ( నరేందర్ )ని దుర్భాషలాడి శివమాల ధరించిన నరేందర్‌ను మరియు శివ మాలను అవమానించడని బుధవారం ఉదయం యాలాల్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు రావడం జరిగింది దీంతో ఈ ఫిర్యాదు విచారణలో ఉండగా శివ స్వాములు సుమారు 100 మంది వరకు లక్ష్మి నారాయణ పూర్ ఎక్స్ రోడ్డులో రాస్తారోకో చేస్తుండగా అది తెలిసిన మెట్లు నరేష్,యాలాలలకు రాగా విషయం తెలుసుకున్న శివ స్వాములు మూకుమ్మడిగా మెట్లు నరేష్‌పై దాడి చేసి కొట్టారు.అక్కడి నుండి తప్పించుకొని పోలీస్ స్టేషన్ వచ్చి మెట్లు నరేష్ ఇచ్చిన ఫిర్యాదు పైన దాడి చేసిన శివస్వాములపై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పి కోటిరెడ్డి పేర్కొన్నారు.శివ మాలా ధరించిన నరేందర్ ఇచ్చిన ఫిర్యాదుపై మెట్ల నరేష్‌పైన కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్పి తెలిపారు.



# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

# వార్త

## టీఎస్ మాడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**
జిల్లాలోని పూడూరు టీఎస్ మాడల్ స్కూల్ లో 2023-24 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి లో పూర్తి స్థాయి సీట్లకు, 7 నుంచి 10వ తరగతులలో ఖాళీ సీట్ల భర్తీ కోసం విద్యార్థుల నుంచి ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పూడూరు మాడల్ స్కూల్ ప్రిన్సిపల్ పి.శ్రీదేవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని, నిరుపేద విద్యార్థులైతే సంబంధిత ధృవ పత్రాలు తీసుకువస్తే పాఠశాలలోనే ఉచితంగా ధరఖాస్తు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 15 లోపు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 16న ప్రవేశ పరీక్షను ప్రభుత్వం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తెలంగాణ మాడల్ సూల్స్‌లో ఆంగ్ల మాధ్యమంలో నిష్ణాతులైన ఉపాధ్యాయులచే విద్యాబోధన నిర్వహిస్తారని, సకల సదుపాయాలతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధనందించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుపేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## మంత్రి సబితాఇంద్రారెడ్డిని కలిసిన డీసీపీ సీహెచ్ శ్రీనివాస్



మంత్రిని కలిసిన డీసీపీ శ్రీనివాస్

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదారబాద్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :**
రాచకొండ కమీషనరేట్ పరిధిలో నూతనంగా ఏర్పాటు అయిన మహేశ్వరం జోన్ మొదటి లా అండ్ ఆర్డర్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన సీహెచ్ శ్రీనివాస్ బుధవారం తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి డీసీపీ శ్రీనివాస్‌ను అభినందిస్తూ లా అండ్ ఆర్డర్‌పై పలు సూచలనలు, సలహాలు వివరించారు.

## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు ఎప్పటిలాగే మొండి చేయి

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదారబాద్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణపై ఎప్పటిలాగే మొండి చేయి చూపారని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ఆరోపించారు. విద్యా, వైద్య రంగాలను కేంద్ర బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. విభజన చట్టంలో పొందుపరిచిన విధంగా తెలంగాణకు రావాల్సిన వెనుకబడ్డ ప్రాంతాల నిధులకు మరోసారి మొండి చేయి చూపిందని పేర్కొన్నారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేస్తేనే 0.5 శాతం ఎఫ్ ఆర్ బి ఎం అనుమతిస్తామని షరతు పెట్టడం అంటే బోరుబాయిల కాడ మీటర్లు పెట్టి రైతుల ఇంటికి బిల్లు పంపించాలని చెప్పకనే చెప్పారని విమర్శించారు. 15 ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఇవ్వాల్సిన నిధుల్లో కోత విధించి గ్రామీణ పట్టణ స్థానిక సంస్థలకు తీవ్ర అన్యాయం చేశారని మంత్రి తెలిపారు. ఈ బడ్జెట్ పూర్తిగా రైతులకు, పేదలకు వ్యతిరేకంగా ఉన్నదని అన్నారు. పేదలకు ఆహార భద్రత కల్పించేందుకు ఉద్దేశించిన ఉపాధి హామీ పథకానికి నిధుల్లో కోత విధించి ప్రభుత్వం పెద్ద తప్పు చేసిందని మంత్రి పేర్కొన్నారు. విభజన చట్టంలో తెలంగాణ హామీలను మరోసారి తుంగలో తొక్కిందని మంత్రి ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైందని అన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత

**- మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి**

**మేడ్చుల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు, సమగ్రాభివృద్ధే లక్ష్యంగ, ప్రధానంగ రైతులకు, యువతకు, మహిళలకు, వెనకబడినవర్గాల సంక్షేమం కోసం కేంద్ర బడ్జెట్‌లో ప్రాముఖ్యతను ఇచ్చిందని మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఈ సందర్భంగ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సమగ్రాభివృద్ధి కోసం పెట్టిన బడ్జెట్ తప్ప ఇదీ ఎన్నికల కోసం పెట్టిన బడ్జెట్ కాదని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో బడ్జెట్‌ను ప్రవేశపెట్టటం జరిగింది. సప్తరుషిల రీతిలో బడ్జెట్‌లో ఏడు అంశాలకు ప్రాధాన్యతను ఇవ్వటం జరిగిందన్నారు. అమృత కాలంలో ఇది తొలిబడ్జెట్ అని, దేశ అభివృద్ధిని ప్రపంచ దేశాలు గుర్తించినట్లు పేర్కొన్నారు. భారత్ 5వ ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందన్నారు. పిఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 28 నేలలు 80కోట్ల మందికి ఉచిత ఆహార ధాన్యాలు అందించారని ఆయన అన్నారు. మహిళలు ఆర్థికంగ రాణించేలా 81లక్షల సెల్ఫ్‌హెల్ప్ గ్రూపులు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదలను ఆదుకోవటానికి పలు సంక్షేమ పథకాల అమలుకు బడ్జెట్‌లో కేటాయింపులు జరిగినట్లు తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం పేదల కోసం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని, అందిస్తుందన్నారు. దళితుల అభివృద్ధికి ప్రత్యేక పథకాలు, ఎస్సీ.ఎస్టీ వర్గాల శ్రేయస్సు కోసం కూడ బడ్జెట్‌లో కేటాయింపులు, ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు. వివిధ రంగాలతో పాటు ఫార్మా రంగానికి ప్రత్యేక పథకం ప్రభుత్వ,ప్రైవేట్ భాగస్వామ్యంకు మరింత ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందని పి.విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు.

## పట్నం మున్సిపల్ కమిషనర్‌కు జాతీయ మైనారిటీ కమిషన్ నోటీసులు

**ఇబ్రహీంపట్నం, పిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కమీషర్‌కు జాతీయ మైనిరిటీ కమీషన్ జనవరి 31న నోటీసులు జారీ చేసింది.గతంలో మున్సిపాలిటీ పరిధిలోని వినోభా నాగర్‌లోని సాధన కుటీర్‌లో ఏలాంటి నోటీసులు ఇవ్వకుండ అక్రమ నిర్మాణాలని కూల్చిన ఘటనపై విద్యార్థులు జాతీయ మైనారిటీ కమీషన్‌కు స్థానిక ఎమ్మెల్యే,మున్సిపాలిటీ అధికారులపై ఫిర్యాదు చేసారు.ఫిర్యాదుపై స్పందించిన జాతీయ మైనారిటీ కమీషన్ మంగళవారం నోటీసులు జారీ చేసింది.ఈ నోటీసులో ఘటనపై 21రోజుల్లో పూర్తి నివేదికను కమీషన్ ముందు ఉంచాలని పేర్కొంది.

# దర్జాగా కర్నాటక లారీలు

- రాయల్టీ ఎగ్గొట్టి నాపరాయి రవాణా
- బార్లా తెరుచుకున్న సరిహద్దు చెక్‌పోస్టు
- మధ్యవర్తుల లూటీ
- లారీకి రూ.8 వేల వసూళ్లు ?
- సర్కార్ ఖజానాకు భారీగా గండి

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
నాపరాయి అక్రమ రవాణా గురించి ఎంత చెప్పుకొన్నా తక్కువే. కర్నాటక సరిహద్దున ఉన్నందున తాండూరు ప్రాంతంలో దర్జాగా దందా సాగుతోంది. అధికారులను బెదిరించి మధ్యవర్తులు కోట్లకు పడగెత్తుతున్నారు. సర్కారు ఆదాయానికి భారీగా గండి కొడుతున్నారు. ఈ తతంగం సరికొత్తదేమీ కాదు. కానీ లారీకి రూ.8 వేల చొప్పున వసూలు చేస్తున్నట్లు వస్తున్న ఆరోపణలు ఇక్కడ కొత్త దందాగా చెప్పవచ్చు. కర్నాటక రాష్ట్రం మిర్యాణం నాపరాతి గనుల నుంచి తాండూరుకు రాయల్టీ ఎగ్గొట్టి 'రఫ్' ఆడిస్తున్నారు. ఇక్కడ చేసే స్టోన్ పాలిషింగ్ కోసం రఫ్ రాళ్ల తరలింపు వెనక భారీ అక్రమమే సాగుతోందని ఆరోపణలు వస్తున్నాయి. మన రాష్ట్రంలో రాయల్టీ ధరలు అధికంగా ఉండటమే అందుకు కారణం. కర్నాటకలో వెయ్యి చదరపు మీటర్ల నాపరాయికి రూ.వెయ్యి రాయల్టీ ఉండగా మన రాష్ట్రం ప్రభుత్వం రూ.3 వేలు నిర్ణయించింది. దానివల్ల రాయల్టీ ఎగవేతకు లైన్ కియర్ చేసుకున్నారు. తెలంగాణ సరిహద్దుకు కేవలం కిలోమీటరున్నర దూరాన ఉన్నందున సుమారు 80 శాతం నాపరాయి లారీల సరకు రాయల్టీ ఎగవేసి మన రాష్ట్రంలోకి తరలిస్తున్నారు. మిర్యాణం నుంచి తాండూరు వైపు రోజూ సుమారు 75 నుంచి 80 లారీల సరకు రవాణా జరుగుతున్నట్లు స్థానికవర్గాల సమాచారం. కానీ వారు 10 శాతం వాహనాలకు మాత్రమే రాయల్టీలు చెలిస్తున్నట్లు తెలిసింది. ఒక్కో లారీ రోజూ మూడు ట్రిప్పుల వరకు రవాణా చేస్తున్నట్లు చెబుతున్నారు. ఈ దందాను నిలువరించాలని గనులు, భూగర్భవనరులశాఖ అధికారులు విశ్వప్రయత్నాలు చేసినా అనేక రాజకీయ ఒత్తిళ్ల కారణంగా వెనకడుగు వేస్తున్నారు. పనిలో పనిగా కర్నాటకలోని ఓ మధ్యవర్తి ప్రతి లారీకి నెలసరి రూ.8 వేల చొప్పున అక్రమంగా వసూలు చేసి తాండూరు ప్రాంతంలో కొంతమందికి చెల్లిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అలా 75 లారీలకు వసూలు చేసిన మొత్తాన్ని తమ జేబుల్లోకి వేసుకుంటున్నారు. కర్నాటకలో పొందిన ఒక రాయల్టీపై అదనంగా మూడు లారీలను మన రాష్ట్రంలోకి చొరబెడుతున్నారు. ఈ దందా వల్ల మన ఖజానాకు గండి పడుతోంది. ఇక మన రాష్ట్రంలోని ఓగీపూర్, మల్కాపూర్ తదితర ప్రాంతాల నుంచి కూడా ఇల్లీగల్‌గా నాపరాయి రవాణా జరుగుతోంది. ఒక రాయల్టీపై మూడు, నాలుగు లారీల సరకు రవాణా చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల కాలంలో మన రాష్ట్రంలో కొత్త లీజులు ఇవ్వడం లేదు. పాత లీజులనే పొడగించుకుంటూ దందా చేస్తుండగా చాలామంది ఎలాంటి లీజులు లేకుండా సరకు రవాణా చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఇటీవల కాలంలో సరిహద్దుల వద్ద నిఘా లేకపోవడం, అధికారులపై మితిమీరి రాజకీయ ఒత్తిళ్ల చేయడం వల్ల ఖజానాకు గండి పడుతోంది.

# విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత : మంత్రి మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో విద్య వైద్యరంగానికి పెద్ద పీట వేస్తున్నామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని పోచారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా బుధవారం మోడల్ స్కూల్‌ను మంత్రి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇతోధికంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు 20.87 లక్షలతో పాఠశాలకు రంగులు వేయించడం, ఫర్నీచర్ కొనుగోలు, కిచెన్ షెడ్డు నిర్మాణం, మంచి లైటింగ్, తాగునీటి వసతి, బోర్డుల ఏర్పాటు వంటి వసతులు కల్పించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కొరకు పాఠశాలలను ఆధునీకరణ చేయడం, విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన వసతి ఏర్పాటు వంటి వసతులు కల్పిస్తున్నట్లు తెలిపారు.



పోచారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మంత్రి మల్లారెడ్డి, అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య తదితరులు

మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య, కమిషనర్ ఎ. సురేశ్, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు సామల శ్రీలత రెడ్డి, మహేశ్, చింతల రాజశేఖర్, ఎస్. సాయిరెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బద్దం మమతరాణి, ఎ. శైలజ, బి. హరిప్రసాద్‌రావు, బి. హేమ, ఎస్. రవీందర్ గౌడ్, ఎస్. సుధా లక్ష్మి, కోఆప్షన్ సభ్యులు ఎండీ అక్రం అలీ, దాసరి శంకర్, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి, సామల బుచ్చిరెడ్డి, నర్రి కాశయ్య, ఎ. బాల్‌రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్, మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, ఏ ఈ. నరేశ్, బోయపల్లి సత్తిరెడ్డి, బి. రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

- -సమాజంలో పోటీ పడే విధంగా ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం అమలు
- -పాఠశాలలను ఆధునిక దేవాలయాలుగా గుర్తించాలి
- -మన ఊరు మన బడి కార్యక్రమంలో మంత్రి సబితారెడ్డి

**కందుకూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందరికి విద్య అందరి లక్ష్యం కావాలని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. కందుకూరు మండలం రాచులూరు గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమంలో బాగంగా అభివృద్ధి పర్చిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను బుధవారం సాయంత్రం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంత కుమారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాలో ఏర్పాటు చేసిన మౌళిక సదుపాయాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు. అభివృద్ధిలో చదవు ముఖ్యమైనదని అవకాశాలను అందిపుచ్చుకుని ప్రతి ఒక్కరు చదవుకోవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం మనఊరు మనబడి కార్యక్రమం తీసుకొవడం జరిగిందని దానికోసం రూ 7300 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతగా రూ 3500 కోట్లతొ 9000 పాఠశాలలను అభివృద్ధి పర్చడం జరిగిందన్నారు. వచ్చే యేడాది మిగతా పాఠశాలల అబివృద్ధి జరుగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటు గురుకులాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని విద్యార్థుల పోటీపెరిగిందని విద్యాభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాలలను మరో దేవాలయాలుగా గుర్తించి అరాచక కార్యక్రమాలకు దూరంగా ఉండేలా ప్రజలు దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులు బాద్యతగా పాఠశాలల బాగోగులు చూడాలని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని వర్గాల ప్రజలకు ఇంగ్లీషు బోదన అందించాలని సంకల్పంతో ప్రస్తుత సంవత్సరం 1నుండి 8 వతరగతి వరకు ఇంగ్లీషు మీడియం అమలు చేయడం జరిగిందన్నారు. అదేవిదంగా ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు సరైన వెలుతురు, చల్లనిగాలి, ఇలా 12 రకాల మౌళిక వసతులను కల్పిడం విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబానికి కుటుంబ సభ్యునిగా ప్రతి పిల్లవాడికి ఉన్నతమైన విద్య అందించడానికి ప్రజలకు చదువులు బారంకాకుండా చూడాలనే ఆశయంతో ఈ కార్యక్రమాలను తీసుకోవడం జరుగుతుం దన్నారు. వీటిని సద్వినియోగం చేసుకునే బాద్యత తల్లి తండ్రులపైన ఉంటుందని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమానలు ప్రజలకు అందించేలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక చొరవ చూపాలని కొరారు. ఈకార్యక్రమంలో సిఎస్ శాంతకుమారి, ప్రిన్సిపల్ సెక్రెటరీ విద్యాశాఖ వాకాటి కరుణ, జెడ్పి చేర్పర్సన్ డా అనితాహరినాద్‌రెడ్డి, కలక్టర్ అమోయ్ కుమార్, డైరెక్టర్ దేవసేన, ఎఎస్‌పిడి రమేష్, అడిష్నల్‌కలక్టర్ ప్రతీక్‌జైన్, డిఇఒ సశీందర్‌రావు, ఎంఇఒ క్రిష్ణ, ఎంపిపి మందజ్యోతిపాండు, జడ్పిటిసి బొక్క జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, సర్పంచ్ శ్రీనివాస్, ఎంపిటిసిలు సర్పంచ్‌లు అధికారులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గోన్నారు.

## నేడు మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్‌గా అమోయ్‌కుమార్ బాధ్యతలు..?

**-జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు**

**మేడ్చుల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా నూతన కలెక్టర్ అమోయ్‌కుమార్ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో గురువారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు అధికార వర్గాల నుంచి సమాచారం. దీనికి సంబంధించి జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేసింది. మేడ్చల్ జిల్లా నూతన కలెక్టర్‌గా ఆమోయ్‌కుమార్ నియమితులైన సంగతి తెలిసిందే. ప్రస్తుత మేడ్చల్ జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ హరీశ్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా బదిలీపై వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహించిన అమోయ్ కుమార్ మేడ్చుల్ జిల్లా నూతన కలెక్టర్‌గా నియమితులు కావటం, ఇక బాధ్యతలు గురువారం చేపట్టనున్నందున మేడ్చుల్ జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. ఇక మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాకు రెగ్యులర్ కలెక్టర్‌గ అమోయ్‌కుమార్ నియమితులు కావటంతో జిల్లా అధికార యంత్రాంగంలో పరిపాలన పరంగ కొంత మేరకు మార్పులు వచ్చె అవకాశాలు ఉన్నాయని చెప్పవచ్చు. ఇక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్, ఇద్దరు జిల్లా అదనపు కలెక్టర్లు రెగ్యులర్‌గ ఉండనున్నందున జిల్లా అధికారులతో కలెక్టరేట్ కళకళలాడనుందని అధికార వర్గాల్లోనే చర్చనీయాంశంగ మారింది.

## స్టాండింగ్ కమిటీలపై సమీక్ష



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల పనితీరునుపై శాఖల వారీగా సునీతా రెడ్డి బుధవారం జడ్పిలో సమీక్ష నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలయ్యేలా చూడాలని ఇందుకు ఆయా శాఖల అధికారులు నిర్దిష్ట ప్రణాళికతో అమలు చేసేలా కృషి చేయాలని సూచించారు.ఆర్థిక,ప్రణాళిక ,గ్రామీణాభివృద్ధి, రహదారులు, విద్య,వైద్యం,గ్రామీణ,నీటి సరఫరా,పారిశుధ్యం జాతీయ ఉపాధి హామీ పథకం, విద్యుత్,గ్రామీణ అభివృద్ధి తదితర అంశాలలో ఇప్పటివరకు జరిగిన పురోగతి, కొత్తగా ప్రతిపాదించిన పనుల వివరాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ఏడు స్థాయి సంఘాల సమావేశాలు ఆయా సంఘాల చైర్‌పర్సన్ల అధ్యక్షతన జరిగాయి.ప్రధానంగా వ్యవసాయం,విద్యాం,వైద్యం,రహదారులు,పంచాయతీరాజ్ ,తదితర అంశాలపై చర్చించారు.పత్తిపంట ధరల విషయంలో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు.ధరలు స్థిరంగా ఉండడంతో రైతులు అమ్ముకోకుండా ఇళ్లలోనే నిల్వచేసారని తెలిపారు.ధరలు స్థిరంగా ఉండడంతో రైతులు అమ్ముకోకుండా ఇళ్లలోనే నిల్వ చేసారని తెలిపారు.డిమాండ్ ఉన్నా ధరలు పెరగకుండా కొందరు వ్యాపారస్తుల సిండికేట్‌గా మారారని రైతులు ఆరోపిస్తున్నారని ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు,సమన్వయంతో వ్యవహరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు.రానున్న స్థాయి సంఘాల సమావేశానికి వివిధ శాఖలకు చెందిన జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని జడ్పిచైర్‌పర్సన్ అధికారులకు అదేశించారు.వ్యవసాయ స్థాయి సంఘం చైర్మన్,జడ్పివైస్ చైర్మన్ విజయ కుమార్ అధ్యక్షతన వ్యవసాయ శాఖకు సంబంధించిన అంశాలపై చర్చించారు.జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కల్పిస్తున్న సదుపాయాలు,ఇతర అంశాలను వ్యవసాయ శాఖ అధికారి సభ్యులకు వివరించారు.స్త్రీ,శిశు సంక్షేమ స్థాయి సంఘం చైర్‌పర్సన్ సుజాత అధ్యక్షతన జరిగిన సమావేశంలో అంగన్‌వాడీ భవనాల నిర్మాణం,చిన్నారులకు పౌష్టికాహారం సరఫరా,నాణ్యత తదితర అంశాలపై సభ్యులు ఐసిడిఎస్ అధికారులతో కలిసి చర్చించారు.సాంఘిక సంక్షేమం స్థాయి సంఘం సమావేశం చైర్‌పర్సన్ రేణుదేశాయ్ అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సాంఘిక,గిరిజన సంక్షేమ ,వెనుకబడిన తరగతులు మైనారిటీ,యువజన సర్వీసులు,ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ విభాగాల్లో అమలవుతున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులతో సభ్యులు చర్చించారు.సమావేశంలో జడ్పిటిసిలు,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కీసరగుట్ట బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక బృందాల ప్రదర్శనకు దరఖాస్తుల స్వీకరణ : డిఇఓ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
కీసరగుట్ట జాతర బ్రహ్మోత్సవాల్లో భక్తుల కొరకు సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనకు బృందాల వారు అనుమతి పొందటానికి ధరఖాస్తులు ఈ నెల 6వ తేదీ సాయంత్రం 5గంటలలోపు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారి పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ధరఖాస్తులను సమర్పించాల్సి ఉంటుందని ఆమె స్పష్టం చేశారు. ఆ తరువాత వచ్చిన ధరఖాస్తులను స్వీకరించటం జరగదన్నారు. అయితే ఈ నెల 16నుంచి 21వ తేదీ వరకు కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు జరుగుతున్నట్లు తెలిపారు. అయితే సాంస్కృతిక ప్రదర్శనలు చేసే వారు కార్యక్రమాలు అన్ని కూడ సేవా దృక్పథంతో మాత్రమే ఉచితంగ ప్రదర్శించాల్సి ఉంటుందన్నారు. వీటికి ఎలాంటి కిరాయిలు, రుసుంలు ఇతర అలవెన్సులు చెల్లించటం జరగదని డిఇఓ స్పష్టం చేశారు. దేవుని కృపకు పాత్రులై పాల్గొని విజయవంతం చేయాల్సి ఉంటుందని డిఇఓ విజయకుమారి పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు సెల్‌నెంబరు 8885268081ను సంప్రదించవచ్చని ఆమె సూచించారు.

# అధికార పార్టీ అన్నిరంగాల్లో విఫలమైంది

**- టీపీసీసీ రాష్ట్ర పధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- బడా కంపెనీలకు తొత్తుగా మారిన కేంద్ర ప్రభుత్వం**
**- రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గం కాంగ్రెస్ కంచుకోట అని నిరూపిస్తాం**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రంలో వైద్యరంగాన్ని, విద్యారంగాన్ని, రైతాంగాన్ని, నిరుద్యోగులను ఇలా అన్ని రంగాలను విస్మరించి బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా విఫలమైందని, బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన రాజకీయం చేస్తుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మండి పడ్డారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో నియంత పాలన, కుటుంబ పాలన నడుస్తుందని, ప్రజల ఇబ్బందులు నాయకులు పట్టడం లేదని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇస్తామని చెప్పిన కేసీఆర్ ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా కేవలం 12వేల ఇండ్లు మాత్రమే పంపిణీ చేశారని ఆయన ఎద్దేవా చేశారు. ఇక నియోజకవర్గంలోనైతే సంచారజాతులకు చెందిన 300 కుటుంబాలు ఉన్నా ఏ ఒక్కరికి ఒక్క డబుల్ బెడ్‌రూం ఇల్లు ఇవ్వలేకపోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల కోసం గుంజుకున్న రైతుల భూములకు పరిహారం ఇవ్వలేకపోయిందని ఆయన అన్నారు. అదేవిధంగా సాగునీటి కోసం చేపట్టిన ప్రాజెక్టులు సంపూర్తిగా మిగిలిపోయాయని, రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యతో విద్యార్థులను నట్టేటా ముంచారన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమి, దళిత సీఎం, కుటుంబానికి 10 లక్షలు అని చెప్పి దళితులను నిలువునా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ రైతు వ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో 8వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అంటే బందిపోట్ల రాక్షస సమితిగా ఆయన అభివర్ణించారు. కేంద్రంలోని బీజేపీ పార్టీ ఓ జూమ్మ పార్టీ ఇప్పటి వరకు దేశంలో ఉన్న ప్రభుత్వ సంపదను పూర్తిగా ప్రైవేటు పరంగా చేసి ఎందరో పేద ప్రజలను మోసం చేశారన్నారు. కేవలం ప్రైవేటు వ్యక్తుల అభివృద్ధికోసమే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ఇప్పటి వరకు బడా బడా కంపెనీలకు చెందిన 72వేల కోట్ల రుణాలు మాపీ అయ్యాయి తప్ప ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయలేకపోయారని ఆయన ఎద్దేవా చేశారు. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దానం చేసిన నరేంద్రమోడీ పాలనలో నిరుద్యోగం 45 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరుకుందని, 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. అన్ని రకాలుగా విఫలమైన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరు హత్ సే హత్ జోడో యాత్ర ద్వార గడపగడపకు చేరవేస్తామని, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో జరిగిన మంచిని సహితం ప్రజలకు వివరిస్తామని అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర స్పూర్తితో చేపడుతున్న హత్ సే హత్ జోడో యాత్ర దిగ్విజయం చేస్తామని అన్నారు.



మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్

**నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా....**
నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఒక్కటై అధికార పార్టీ బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధి చెబుతాము. నియోజకవర్గం కాంగ్రెస్ అడ్డా అని మరోసారి నిరుపించడానికి ప్రతి కార్యకర్త సిద్ధమవుతున్నాడని వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. హత్ సే హత్ జోడో యాత్ర ద్వార రాహుల్ గాంధీ సందేశాన్ని గడపగడపకు చేరవేసేలా కార్యకర్తలు కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. మహిళ సంఘాలు, బ్లాక్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ఇలా అన్ని వర్గాల పార్టీ నాయకులతో, కార్యకర్తలతో కలిసికట్టుగా పార్టీ విజయమే లక్ష్యంగా రాబోయే రోజుల్లో కార్యక్రమాలు నిర్వహించబోతున్నామని ఆయన స్పష్టం చేశారు. సబండ జాతికి విముక్తి కల్పించడమే తమ లక్ష్యమని, అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కడ్మూరులో ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజ

**పూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
పూడూరు మండలం పరిధిలోని కడ్మూరు గ్రామ శివాలయం ఆవరణలో బుధవారం ద్వాదశ జ్యోతిర్లింగ మహాపడిపూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. గ్రామానికి చెందిన పలువురు శివస్వాములు మాలాధారణ చేసి 41రోజులుగా నియమ నిష్ఠలతో ధీక్షలు చేపట్టను న్నారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామంలో గురుస్వాముల అధ్వర్యంలో భారీఎత్తున ద్వాదశ జ్యోతిర్లింగ మహా పడిపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాలనుండి వచ్చిన శివస్వాములు గ్రామ నాయకులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆదిదేవుడి ఆశీర్వాదంతో ప్రతిఒక్కరు చల్లంగ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పడిపూజలో పాల్గొన్న భక్తులకు గురు స్వాములు తీర్థప్రసాదాలు అందజేయగా, జెట్టిగారి సుధాకర్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా, టెంట్ వేయించేందుకు జె శంకరయ్య ఆర్థికసాయం అందించారు. గురుస్వామి జంగారెడ్డి అధ్వర్యంలో భజన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, పలు గ్రామాలకు చెందిన శివస్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



పూడూరు మండల మన్నెగూడ పాఠశాలలో మనూరు, మనబడి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, ఎంపిపి, జడ్పీటీసి తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నడిపించడం గర్వించదగ్గ విషయమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి మన ఊరు, మనబడి కార్యక్రమంలో భాగంగా బుధవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా మరమత్తులు చేసిన గదులను ఎంపిపి మల్లేశంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు. ప్రతిఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్బీటీసి మేఘమాలగుప్తా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచ్ వినోద్‌గౌడ్, ఎంఈఓ హరిశ్చంద్ర, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్, ఎంపిటిసి మస్రత్ ఆదిల్, రాకంచెర్ల దేవస్థానం చైర్మన్ నర్సింహ్మా, నాయకులు సిఎచ్ నర్సింహ్మా, జాహెద్, దయానంద్‌గౌడ్, అమీర్‌అలీ, శేఖర్‌గౌడ్, పాఠశాల ఉపాధ్యాయులు, పలు గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు బలపడతాయి సునీల్ జాదవ్



మాట్లాడుతున్న సునీల్ జాదవ్

**పెద్దేముల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
క్రీడలతో స్నేహ సంబందాలు బలపడుతాయని జడ్పిటిసి ధారాసింగ్ తనయుడు సునీల్ జాదవ్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని జడ్పిటిసి ధారాసింగ్ నేతృత్వంలో సునీల్ జాదవ్, నవీన్ జాదవ్ అధ్వర్యంలో బుదవారం పెద్దేముల్ తాండాలో బంజారా క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీల్ జాదవ్, నవీన్ జాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులలో దాగియున్న నైపుణ్యం వెలికితీయడానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. అందుకు మారుమూల తాండాలలో ఉన్నటువంటి క్రీడాకారుల నైపుణ్యం వెలికితీయడానికి తాము ఈ టోర్నమెంటును ప్రారంభించినట్లు చెప్పారు. క్రీడలు శారీరక ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమేనని అన్నారు. క్రికెట్ ఆర్గనైజర్స్ సురేష్, సంతోష్, రాహుల్, ధన్‌రాజ్, గణేష్, శ్రీను, నరేష్, ప్రవీన్ తదితరులు మాట్లాడుతూ ప్రథమ బహుమతి రూ.40 వేలు, ద్వితీయ బహుమతి రూ.20 వేలు, నిర్ణయించినట్లు చెప్పారు. ఇప్పటి వరకు 37 టీంలు తమ పేర్లను నమోదు చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాము నాయక్ జాదవ్, వార్డు మెంబర్ లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజికవేత్త లక్ష్మణ్‌కు డాక్టరేట్ అవార్డు ప్రదానం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామానికి చెందిన సామాజికవేత్త సేవలు అందిస్తున్న అంతర్జాతీయ మానవహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచినీళ్ల లక్ష్మణ్‌కు బార్‌క్లే యూనివర్సిటీ (యుఎస్ ద్వారా) డాక్టరేట్‌ను అందజేసింది. బుధవారం ఆయన శామీర్‌పేట మండలం అలియాబాద్ నుంచి వెళ్లిన మంచినీళ్ల లక్ష్మణ్ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగ మంచినీళ్ల లక్ష్మణ్ మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పనిచేస్తూ తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాల్లోనూ గత 23సంవత్సరాలుగ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది, అంతర్జాతీయ మానవహక్కుల సంఘం సౌత్ ఇండియా డైరెక్టర్, డాక్టర్ ఎవి స్వామి ఆశీస్సులతో తాను ఎలాంటి లాభాపేక్ష లేకుండ పలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఆరోగ్య పరంగ సేవలు, సలహాలు, సూచనలు అందిస్తున్న వాటిని పరిశీలనలోకి తీసుకుని మంచినీళ్ల లక్ష్మణ్‌కు సోషల్ వర్కర్‌గా గుర్తించి డాక్టరేట్ అవార్డును అందజేశారు. అదే విధంగ డాక్టర్ ఎవి స్వామికి, డాక్టర్ ఫ్రెడ్రిక్ ఫ్రాన్సిస్ ఎల్పి వికె కు అందజేయటం జరిగింది. తన సేవలను గుర్తించి డాక్టరేట్ అవార్డును, సర్టిఫికెట్స్‌ను అందజేసినందుకు సహకరించిన ఆత్మీయులందరి తరపున దన్యవాదాలు తెలుపుతున్నట్లు డాక్టరేట్ అవార్డును అందుకున్న మంచినీళ్ల లక్ష్మణ్ పేర్కొన్నారు. డాక్టరేట్ అవార్డును అందుకున్న మంచినీళ్ల లక్ష్మణ్‌కు పలువురు అభినందనలు తెలియజేశారు.



అలియాబాద్ గ్రామానికి చెందిన అంతర్జాతీయ మానవహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ మంచినీళ్ల లక్ష్మణ్ డాక్టరేట్ అవార్డును అందుకున్న దృశ్యం, పాల్గొన్న సామాజిక ఆధ్యాత్మికవేత్త, హైకోర్టు సీనియర్ న్యాయవాది డాక్టర్ ఎ.వి.స్వామి, తదితరులు

# విద్యార్థుల భవిష్యత్తుకు సకల సౌకర్యాలు : ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**- గంట్లవెల్లి, రాయికల్ గ్రామాల్లో మన ఊరు - మన బడి కార్యక్రమాలు**



పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :**
మన ఊరు– మన బడి పథకం ద్వారా రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తుకు సకల సౌకర్యాలు సమకూరుతున్నాయని, రాబోయే కాలంలో విద్యార్థులు ఉన్నతంగా స్థిరపడటానికే ముఖ్యమంత్రి కేసీఆర్ మన ఊరు మనబడి వంటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. బుధవారం ఫరూఖ్‌నగర్ మండలం గంట్లవెల్లి, రాయికల్ గ్రామాల్లో మన ఊరు – మన బడిలో భాగంగా నిర్మించిన పాఠశాల భవనాలను ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. మన ఊరు మన బడి పథకం ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు అన్ని మౌళిక వసతులను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. నియోజకవర్గంలో విద్యార్థుల భవిష్యత్తుకు పునాదిగా అన్ని పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేందుకే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2021 బడ్జెట్ సమావేశంలో ఈ పథకం అమలు, విధివిదానాల రూపకల్పన చేయడం జరిగిందని ఆయన వివరించారు. ఇకపై రాబోయే తరంలో ఎక్కువ శాతం విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదివేలా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాభోదన అందుతుందని, అందుకు ముఖ్యమంత్రి కృషి, పట్టుదలే కారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో తెలంగాణపై కేంద్రం సవతితల్లి ప్రేమ

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి**



మన్నెగూడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి, పక్కన ఎంపిపి మల్లేశం తదితరులు

**పూడూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
బడ్జెట్ కేటాయింపులో తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం సవతితల్లి ప్రేమ చూపుతుందని, వచ్చే ఎన్నికల్లో కేంద్రానికి తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై పూడూరు మండలం మన్నెగూడలోని అతిధిగృమంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8ఏళ్లుగా తెలంగాణకు కేంద్రం కేటాయించిన బడ్జెట్ శూన్యమని, భారతీయ జనతాపార్టీ పాలించే రాష్ట్రాలకోనీతి, తెలంగాణ రాష్ట్రానికోనీతిగా వ్యవహరించడం సమంజసం కాదని నిలదీశారు. ప్రపంచంలోనే కాళేశ్వరం ప్రాజెక్ట్ నెంబర్1 అని ఈ ప్రాజెక్ట్‌తోపాటు పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయహోదా కల్పించకపోవడం సిగ్గుచేటన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సిఎం కెసిఆర్ 33 జిల్లాల్లో 25 మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేశారని వివరించారు. రాష్ట్రానికి కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో రైల్వేలైన్ ఊసేలేదు. బయ్యారం ఉక్కు కంపెనీలేదు, కోచ్‌ప్యాక్టరీలేదు. నవోదయ పాఠశాలలులేవు. ఇలా ఏరంగంలోకూడా రాష్ట్రానికి నిధులు కేటాయించని కేంద్రం తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో లేదా?అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రాయితీల వల్లనే ప్రపంచస్థాయి కంపెనీలు హైద్రాబాద్‌లోవెలువడుతున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వంవల్లనే ఐటితో పాటు ఇతర రంగాల్లో అభివృద్ధి సాధ్యమౌతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం, జడ్పీటీసి మేఘమాలగుప్తా, సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి, సర్పంచ్ వినోద్‌గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు అజారుద్దీన్, ఎంపిటిసి మస్రత్ ఆదిల్, రాకంచెర్ల దేవస్థానం చైర్మన్ నర్సింహ్మా, నాయకులు సిఎచ్ నర్సింహ్మా, జాహెద్, దయానంద్‌గౌడ్, అమీర్‌అలీ, శేఖర్‌గౌడ్, పలు గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎదులాబాద్‌లో అక్రమాలపై డిఆర్‌డిఓ విచారణ

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామపంచాయతీలో అక్రమాలపై బుధవారం మేడ్చల్ డిఆర్‌డిఓ పద్మజారాణీ విచారణ చేపట్టారు. సర్పంచ్, కార్యదర్శి, బిల్‌కలెక్టర్ కుమ్మక్కై ఇంటి నిర్మాణాల వ్యవహారంలో నకిలీ రశీదులు సృష్టించి, అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని మెజారిటీ వార్డుసభ్యులు ఇటీవల మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం విధితమే. పంచాయతీ కార్యాలయంలో ప్రజాప్రతినిధుల సమక్షంలో ఆమె విచారణ జరిపారు. గ్రామపంచాయతీ అనుమతుల రిజిస్టర్, ఐఆర్ బుక్, పన్నుల వసూళ్లకు సంబంధించిన రికార్డులను ఆమె తనిఖీ చేశారు. అనుమతులు, ఆన్‌లైన్ బుక్, ఐఆర్‌ల నిర్వహణ సక్రమంగా లేదని బిల్‌కలెక్టర్ తప్పుడు పత్రాలు, నకిలీ రశీదులు జారీ చేస్తున్నారని వార్డుసభ్యులు చేసిన ఫిర్యాదుపై ఆమె ఆరా తీశారు. బిల్‌కలెక్టర్ రజినికర్‌రెడ్డిని ప్రశ్నించి అనుమతులకు సంబంధించిన నకిలి రశీదుల పుస్తకాలపై వివరాలు తెలుసుకున్నారు. అక్రమ నిర్మాణాల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, పలువురి నుంచి ఇంటి నిర్మాణాల అనుమతుల కోసం డబ్బులు వసూలు చేసి అనుమతి ధరఖాస్తులను మాయం చేశారని ప్రోసీడింగ్స్ ఇవ్వకుండా జాప్యం చేస్తుండటంతో బాధితులు బయటకు వచ్చి చెబుతున్నారని ఇటీవల వార్డుసభ్యులు గ్రామసభలో ఆందోళన చేశారు. సర్పంచ్, కార్యదర్శి, బిల్‌కలెక్టర్‌పై పలు అభియోగాలు చేస్తూ వార్డుసభ్యులు అదనపు కలెక్టర్‌కు రెండుసార్లు ఫిర్యాదు చేశారు. అనుమతుల కోసం వసూలు చేసిన బిల్లుల రశీదులు నిర్మాణదారులకు ఇచ్చి కార్యాలయంలో చూపలేదని తెలుస్తోంది. సమగ్ర విచారణ పూర్తి చేసి జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని డిఆర్‌డిఓ పద్మజారాణి పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను పరిశీలిందుకు సిబ్బంది బృందం ఎదులాబాద్‌కు వస్తుందని ఆమె తెలిపారు. ఘట్‌కేసర్ ఎంపిఓ నందకిషోర్, సర్పంచ్ సురేశ్, కార్యదర్శి ఉష, వార్డుసభ్యులు ఉన్నారు.

## శ్రీవేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



ఎదులాబాద్‌లోని శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం స్వామి ఉత్సవాలను ప్రారంభిస్తున్న ధర్మకర్తలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని రుక్మిణీ, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానంలో బుధవారం సాయంత్రం వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు ఆలయ వంశపారంపర్య ధర్మకర్తలు తగిన ఏర్పాట్లు చేసి భక్తులకు సౌకర్యాలు కల్పించారు. బుధవారం ఆలయంలో తొళక్కం, దివ్యప్రబంధ పారాయణం, ద్రావిడ వేదపారాయణం వేదపండితుల మం త్రోచ్చారణాలతో నిర్వహించారు. గురువారం మంటప ప్రాకారసేవ, దివ్యప్రబంధ పారాయణం, ఈనెల 3న మంటప ప్రాకారసేవ, వైకుంఠోత్సవం (పరమపదోత్సవం), 4న ఉత్సవమూర్తుల పల్లకీలో ఊరగింపు, ఉదయం 11 గంటలకు రుక్మిణీ, సత్యభామ శ్రీవేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం (తిరుకళ్యాణం), 5న సాయంత్రం స్వామి వారి విమాన రథోత్సవం, 6న చక్రతీర్థస్నానము తదితర పూజలు జరుగుతాయని తెలిపారు. గీతా జ్ఞాన యజ్ఞ అనంతరం భగవద్గీతపై ప్రముఖులైన ఆచార్యులచే ఉపన్యాసములు ఉంటాయని భక్తులు అధిక్క సంఖ్యలో పాల్గొనాలని వంధపారంపర్య ధర్మకర్తలు అంబారిపేట అప్పలాచార్యులు, సోదరులు, కుమారులు తెలిపారు.

## కంటి వెలుగు శిబిరం ప్రారంభం

**మెదక్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని 12వ వార్డులో బుధవారం మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్ కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికే తలమానికం అని అన్నారు. నిరుపేదలు కంటి సమస్యలతో బాధ పడొద్దని సీఎం కేసీఆర్ ఈ కార్యక్రమాన్ని చేపట్టార న్నారు. కంటి సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా మందులు, కంటి అద్దాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఆర్‌కె. శ్రీనివాస్, డాక్టర్ శివ్వ మణికంత, వైద్య సిబ్బంది, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## డిసిసిబి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన

**కొల్చారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:** మండలపరిధిలోని కొంగోడ్ గ్రామం లో బుధవారం డీసీసీబీ, పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ సౌభాగ్య, పీఏసీఎస్ చైర్మన్ కృపాకర్‌రెడ్డిలు మాట్లాడుతూ రైతులు సకాలంలో పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించాలన్నారు. ఈ కళా ప్రదర్శనను రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహించడం జరిగింద న్నారు. కార్యక్రమంలో సీఈవో సాయిరెడ్డి, సర్పంచి కుకునూరి మంజుల సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ ఉదయ వేమారెడ్డి, వైస్ చైర్మన్ లక్ష్మయ్య, డైరెక్టర్లు పండరి, లక్ష్మీనర్సమ్మ, శేషగారి, అంబరీష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సంజీవులు, శ్రీనివాస్, బ్యాంక్‌ఫీల్డ్ ఆఫీసర్ పాల్గొన్నారు.

## హెల్త్ అండ్ ఫిట్‌నెస్ ప్రోగ్రామ్‌లో సత్తా చాటిన బాడీ బిల్డర్స్

నాగారం ఫిబ్రవరి1, ప్రభాతవార్త : కర్ణాటకలోని సేడమ్ జిల్లాలో మొట్టమొదటి సారిగా హెల్త్ అండ్ ఫిటెనెస్ షఫీ షమీ బాడీ బిల్డింగ్ అండ్ మెన్స్ ఫిజిక్ ఛాంపియన్ షిప్ =2023 ప్రోగ్రామ్ జరిగింది. ఇందులో మన హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు తమ టాలెంట్ చూపించి విజేతలుగా నిలిచారు. దేవవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి ఈ పోటీలో బాడీ బిల్డర్లు పాల్గొనగా మన హైదరాబాద్ నుంచి పాల్గొన్న హరీష్ కుమార్, మన్సూర్ షా ఇద్దరు కూడా ఓవరాల్ విన్నర్స్‌గా నిలిచారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్ బిబి ప్రో ఖాన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్గనైజర్ షఫీ షమీ మాట్లాడుతూ...అన్ని గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కంటే బాడీ బిల్డింగ్ కోసం చాలా కష్టపడాలని అన్నారు. బాడీ బిల్డింగ్ కాంపిటేషన్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ విన్నరే అని ఆయన చెప్పారు.

## విద్యార్థులు జాతీయస్థాయి క్రీడాపోటీల్లో రాణించాలి

**నర్సాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** ఈ నెల 5 నుండి 9 వరకు ఒరిస్సాలోని పూరిలో జరిగే 44 వ జాతీయ స్థాయి సీనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్‌షిప్‌లో విజయం సాధించాలని తెలంగాణ సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శోబన్‌బాబు అన్నారు. జనవరి 25 నుండి నేటి వరకు నర్సాపూర్‌లోని గిరిజన గురుకుల సాఫ్ట్‌బాల్‌బాలుర అకాడమీలో జరిగిన తెలంగాణ రాష్ట్ర పురుషుల జట్టు శిక్షణ శిభిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశానికి మెదక్ జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు కొడిప్యాక నారాయణగుప్త అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నారాయణగుప్త మాట్లాడుతూ ఈశిక్షణ శిభిరంలో కోచ్ చెప్పిన మెళుకువలను సరిగ్గా అవగాహన చేసుకొని జాతీయ స్థాయిలో రాణించాలన్నారు. స్థానిక గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ బిక్షమయ్య మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతోకలిసి కట్టుగా రాణించి జట్టును విజయ పథంలో నడిపించి విజయం సాధించాల న్నారు. ఈ సమావేశంలోసాఫ్ట్‌బాల్ జాతీయ శిక్షకులు కె.కృష్ణ, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అజయ్‌కుమార్, జిల్లా అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యాంసుందర్‌శర్మ, గిరిజన గురుకుల ప్రాంతీయక్రీడా అధికారి సుజాత , విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా కలెక్టర్‌ను కలిసిన మున్సినల్ కమిషనర్

**నర్సాపూర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** మెదక్‌జిల్లాకు నూతనంగా బదిలీపై వచ్చి పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జిల్లా కలెక్టర్ రాజర్షి షా ను బుదవారం నర్సాపూర్ మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ మర్యాధ పూర్వకంగా కలిశారు ఈసందర్భంగా ఆయన జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు పుష్ప గుచ్చాలను అందజేసి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈ సమయంలో నూతన జిల్లా కలెక్టర్ ను వారిలో మున్సిఫల్ కమీషనర్ వెంకట్ గోపాల్ తో పాటు మున్సిపల్ మేనేజర్ మధుసూదన్ తదితరులున్నారు.

## ప్రయాణాన్ని మరింత సులభం చేయడమే లక్ష్యం

శామీర్ పేట ఫిబ్రవరి1, ప్రభాతవార్త : నూతన విక్రేతలకు 2023లో వారి ఇ కామర్స్ ప్రయాణాన్ని మరింత సులభం చేసేందుకు అమెజాన్.ఇన్ తన అమెజాన్ ఇన్ జనవరి 15 నుంచి ఏప్రిల్ 14 మధ్యలో రిజిస్ట్రరు అయ్యే కొత్త విక్రేతలు అందరికీ 60 రోజుల వరకు రెఫరల్ ఫీజులలో 50శాతం మేర రాయితీ పొందుతారని ప్రకటించింది. ఈ రెఫరల్ ఫీజు అంటే విక్రేతల అమెజాన్‌కు ఆన్‌లైన్ మార్కెట్‌లో విక్రయాలు చేసుకునేందుకు అనుకూలత కల్పించినందుకు చెల్లించవలసిన శుల్కం, రెఫరల్, ఫీజు 50శాతం రాయితీతో అమెజాన్ కొతనత విక్రేతలకు ఈ కామర్స్ వినియోగించుకునేందుకు మద్దతు ఇచ్చే లక్ష్యాన్ని కలిగి ఉందని వెల్లడించింది

## బాల్య వివాహాలపై అవగాహన అవసరం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** బాల్య వివాహలు చట్ట విరుద్దమని, ఒకవేళా అలాచేస్తే చర్యలు తప్పవని మహిళాశక్తి కేంద్రం జిల్లా అధికారి సంతోష అన్నారు. బుధవారం జంగరాయి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జిల్లా మహిళా, శిశు, వికలాంగుల మరియు వయోవృద్దుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహలపై అవగాహన సమావేశం నిర్వహించారు. విద్యార్థులను చదివించాలని, ఉన్నత శిఖ రాలకు చేరేలా తల్లిదండ్రలు కృషి చేయాలని తెలిపారు. బాల్య వివాహం చేపట్టి విద్యార్థుల బంగారు భవిష్యత్తును అందకారం చేయవద్దని అన్నారు. సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించి, వాటిని ఏలా పరిష్కరించుకోవాలో వారికి సూచించారు. ఆడపిల్లలతో మర్యాద పూర్వకంగా మెలగాలని, పెద్దలను, ఉపాధ్యాయులను గౌరవించాలని అన్నారు. సర్పంచి, జ్యోతి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు శ్రీశైల, ఉపాధ్యా యులు రమేష్, మాదవి, నర్సింలు పాల్గొన్నారు.

## కష్టపడే ప్రతి కార్యకర్తను గుర్తిస్తాం

**చిన్నశంకరంపేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తను గుర్తించి పదవులను పార్టీ ఇస్తుందని బిజెపి మండల అధ్యక్షుడు పోగుల రాజు అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో నూతన కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. ఆయన మాట్లాడుతూ పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఇస్తామని, ఎక్కడా ఏ పదవి వచ్చినా ఆ పదవికి వన్నె తిసుకోచ్చే విధంగా పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మండల ఉపాధ్యక్షులుగా బుర్క దాస్, రాజుయాదవ్, కోశాధికారిగా రామ్ నరేష్, కార్యవర్గ సభ్యులుగా పరశురాం కుమార్‌లను ఎంపీక చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, అశోక్, నరెందర్‌రెడ్డి, మధు, భూపాల్ పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించొద్దు

**-కార్మికుల పెండింగ్ వేనాలను చెల్లించాలి : సబిత**



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటియు కార్యదర్శి సబిత

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మధ్యాహ్నభోజన పథకాన్ని ప్రైవేటు ఎజెన్సీ నాందికి అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని సీఐటియు మండల కార్యదర్శి ఎన్.సబిత డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లోని సీఐటియు కార్యాలయంలో బుధవారం యూనియన్ అధ్యక్షులు శ్రీను అధ్యక్షతన జరిగిన మధ్యాహ్నబోజన పథకం కార్మికుల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ ఎజెన్సీలకు హధ్యాహ్న భోజన నిర్వహణను అప్పగించేందుకు నిర్ణయం తీసుకోవడం సరికాదన్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకున్నా అప్పులు చేసి విద్యార్థులకు బోజనం పెడుతున్నారని, నితా ్యవసర సరుకుల ధరలు పెరిగిప్పటికి ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచడం లేదన్నారు. బడ్జెట్‌లో పథకానికి కేంద్రం నిధులు కేటాయించాలని విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, కార్మికుల డిమాండ్లను నెరవేర్చాలని ఆమె పేర్కొన్నారు. ఈసమావేశంలో యూనియన్ అధ్యక్షులు శ్రీను, ఉపాధ్యక్షులు బత్తుల సంతోష్, డి.ధనలక్ష్మి, జ్యోతి, ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కడ మంచి యాదగిరి, ఎన్‌పిఆర్‌డి సంఘం మండల కార్యదర్శి కె.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌తో అన్ని వర్గాల అభివృద్ధి

**- బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేష్**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 1, (ప్రభాతవార్త) :**
2023 –24 సంవత్సరానికి గాను కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధి ఉపయోగపడేలా ఉందని బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎంకనోళ్ల వెంకటేష్ అన్నారు. బుధవారం ఈ మేరకు ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... అంత్యోదయ లక్ష్యంగా సామాన్యుడికి ఉపయోగపడేలా బడ్జెట్ ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలాసీతారామన్‌కు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహిళలకు బ్యాంకుల ద్వారా వడ్డీ లేని రుణాల కోసం 13.7 లక్షల కోట్ల రూపాయలను కేటాయించడం, ఉచిత రేషన్ బియ్యం 2024 వరకు పొడిగించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఆత్మ నిర్భర్ భారత్‌గా ఎదిగే విధంగా సబ్ కా సాత్ సబ్‌కా వికాస్ స్పూర్తితో నరేంద్రమోడీ ప్రభుత్వం పనిచేస్తుందని, దేశ అభివృద్ధి కోసం నిర్మించిన బడ్జెట్‌గా ఆయన కొనిడాయారు. ఇన్‌కామ్ ట్యాక్స్ కట్టే వారికి ఈ బడ్జెట్‌తో కొంత వెసులుబాటు కలుగనుందని అన్నారు. ప్రజల క్షేమం కోసమే బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని మరో సారి ఆర్థిక శాఖ మంత్రి బడ్జెట్ ప్రవేశపెట్టి అందరికి తెలియజేసినట్లయిందని ఆయన పేర్కొన్నారు.

## మూడుచింతలపల్లిలో సమక్క, సారలక్క ప్రత్యేక పూజలు



మూడుచింతలపల్లిలో శ్రీ సమక్క, సారలక్క కు ప్రత్యేక పూజలు జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి గ్రామంలో ర్యాకల లింగంగౌడ్-కళావతిల ఆధ్వర్యంలో బుధవారం శ్రీసమక్క, సారలక్కలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయితే మేడారంలో సమ్మక్క, సారలక్కల మినీ జాతర బుధవారం ప్రారంభమైన సందర్భంగ మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ పొలం వద్ద ఆర్.అశోక్-లత, వారి కుటుంబ సభ్యులు లు ఏర్పాటు చేసిన శ్రీసమ్మక్క, సారలక్క గద్దెల వద్ద వారు ప్రత్యేక పూజలు నిర్వహించి ఓడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకున్నారు. అదే విధంగ వారితో పాటు పలువురు భక్తులు కూడ పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని పూజలు చేశారు. గ్రామానికి సమీపంలో ఉన్న శ్రీసమ్మక్క, సారలక్కలను భక్తులు, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు విచ్చేసి దర్శించుకున్నారు.

## రాష్ట్ర వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ ఉపాధ్యక్షులుగా వెంకటేశ్



ఎన్‌ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో వెంకటేశ్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంఘం–చారిటబుల్‌ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా శివరాత్రి వెంకటేశ్ నియమితులయ్యారు. ఈమేరకు తెలంగాణ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు–చైర్మన్ శివరాత్రి అయిలమల్లు ఆయన నియామకపు పత్రాన్ని జారీ చేశారు. ఘట్‌కేస‌ర్ మండలం మర్రిపల్లిగూడ గ్రామానికి చెందిన శివరాత్రి వెంకటేశ్ వడ్డెర కులస్థుల సంక్షేమానికి కృషి చేస్తుండటంతో ఆయనను చారిటబుల్ ట్రస్టు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమించినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండల వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ఉన్న వెంకటేశ్‌ను చారిటబుల్ ట్రస్టులో ఉపాధ్యక్షులుగా నియమించడం పట్ల స్థానిక వడ్డెర సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్‌ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో వెంకటేశ్‌ను నాయ కులు శాలువాతో సన్మానించి అభినందించారు. వెంకటేశ్ మాట్లాడు తూ వడ్డెర సంఘం చారిటబుల్ ట్రస్టు ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేదలకు సహకారం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. వడ్డెరలను ఎస్టీలలో చేర్చాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తామని వెంకటేశ్ పేర్కొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఆంగ్లం బోధించటానికి ఉపాధ్యాయులు కావలెను ప్రిన్సిపాల్ రమాదేవి

**మొయినాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని తోల్కట్ట గ్రామ రెవెన్యూలోగల చేవెళ్ల తెలంగాణ సాంఘీక సంక్షే చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల యందు తాత్కాలిక పద్ధతిన ఆంగ్లఆంగ్ల మధ్యమంలో భోధించుటకు సిబ్బంది అవసరమున్నట్లు తెలిపారు, ప్రిన్సిపాల్ రమాదేవి మాట్లాడుతూ గురుకుల పాఠశాల యందు తాత్కాలిక పద్ధతిన బోధించుటకు సిబ్బంది కావాలని తెలిపారు. ధరఖాస్తులు కోరుతున్నటువంటి కోర్సులు ఆంగ్లము జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం కోరకు, ఒక లైబ్రేరియన్ ఒకరు మరియు గణితం పి.జి.టి., టిజిటి భోధించుటకు మరో ఇద్దరు కావాలని, తెలిపారు, ఆసక్తికలిగినవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో తేది ఫిబ్రవరి 2,2,2023 గురువారం డ్యెమో కోసం రావాలని తెలిపారు, బోధించుటకు అర్హతలు కలిగి ఆసక్తి ఉన్న వారు, పూర్తిచేసి ఉండాలని తెలిపారు, సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు 7995010635, 8978815827, తాత్కాలిక సిబ్బందికి నెలసరి వేతనం, జూనియర్ లెక్చరర్‌కు 23400, లైబ్రరియన్ వేతనం 14,170, పిజిటి, టిజిటి కు 18200 వేతనాలు చెల్లిస్తామని తెలిపారు,

## ఆధ్యాత్మిక చింతనతోనే ధర్మమార్గం

### -విగ్రహా ప్రతిష్ట వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



బుగ్గోనిగూడ విగ్రహాప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి

**నందిగామ ఫిబ్రవరి1,ప్రభాతవార్త :**
మనిషిలో గల ఈర్షద్వేశాలు తోలగి ....ఉత్తమ గుణాలు పెంపొందించి సర్వమానవాళిక అలాగే సర్వ ప్రాణ కోటికి తన వంతుగా సేవలు అందించడమే ధర్మమార్గమని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి అన్నారు. బుదవారం నందిగామ మండలం బుగ్గోనిగూడలో జరిగిన శివపార్వతుల,గజస్థంభం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...లోక కళ్యాణం కోసమే భగవంతుడు అవతరించారన్నారు.ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తేనే కుటుంబంలో,సమాజంలో సుఖ శాంతులు విరాజిల్లుతాయన్నారు.ఈ వేడుకల్లో మాజీ జడ్పీవైస్ చైర్మన్ ఎన్.నవీన్ కుమార్ రెడ్డి ,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,ఎం.శ్రీనివాస్ గౌడ్,సర్పంచ్ బండి నీలమ్మ,బండి రాజు,బుగ్గ నర్సింహ్మా, బండి రమేష్,సాలయ్య,రెడ్డమోని శేఖర్,బుగ్గ శ్రవణ్,బండ మల్లేష్, రాంచెంద్రి ,బుచ్చయ్య,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాట వేయాలి : చైర్మన్



**నాగారం ఫిబ్రవరి1,ప్రభాతవార్త :**
నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 17వ.వార్డు సత్యనారాయణ కాలనీలో బుధవారం రెంబో ల్యాండ్ పాఠశాలను చైర్మన్ చంద్రారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటవేసేది ఉపాధ్యాయులతోనే సాధ్యమవుతుందన్నారు.అనంతరం స్కూల్ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ కౌకుంట్ల అనంత రెడ్డి,అన్నం రాజులు,శ్రీనివాస్,సురేష్,సంజీవ,కౌకుంట్ల శ్రీకాంత్ రెడ్డి,స్కూల్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**తలకొండపల్లి ఫిబ్రవరి1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పెరుమాల్ల లచ్చయ్య అనారోగ్యంతో మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 3వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల అంజయ్య తన వంతు సాయంగా 3వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లలిత జ్యోతయ్య,సింగిల్ విండో డెరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,వారునడ మెంబర్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,వెంకటయ్య,శ్రీను,రమేష్,రవి కుమార్,వెంకటేష్ యాదవ్,సీతా రవి,తదితరులు పెరుమాండ్ల రాములయ్య,పెరుమండ్ల రాములు,పెరుమాండ్ల మైసయ్య,పెరుమాండ్ల మహేష్,పెరుమాండ్ల జగన్,పెరుమాండ్ల కిరణ్,ఇంజమూరి రమేష్,పెరుమాండ్ల జంగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణానికి ఉప్పల ట్రస్ట్ చేయూత

**తలకొండపల్లి ఫిబ్రవరి1,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో ఉప్పల చారిబుల్ ట్రస్ట్ ద్వారా నిర్మిస్తున్న పూర్తి ఇండ్ల నిర్మాణంలో భాగంగా బుధవారం నిరుపేద కుటుంబానికి చెందిన సొప్పరి వెంకటయ్య,గోర్రె కృష్ణయ్యల,చలమల్ల రమేష్‌ల ఇంటి స్లాబ్ కోసం జడ్పీటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్ట్ ద్వారా సిమెంట్,సీకులు అందజేశారు.ఈ సందర్భంగా ఆ నిరుపేద కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,ఎంపిటిసి సునీత, సుదర్శన్ రెడ్డి,వార్డు మెంబర్ శ్రీను,రాము,తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి

### : మల్‌రెడ్డి రంగారెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులు నిర్లక్ష్యం వహించారని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం విమర్శించారు. పాదయాత్రలో జరిగిన నష్టాన్ని నిరసిస్తూ గునగల్ గేట్ వద్ద కాంగ్రెస్, బిజెపి, వివిధ పార్టీల నాయకులు ధర్నా నిర్వహించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో సా వ్రర్థం కోసం నిరుపేదల ప్రాణాలు పొట్టన పెట్టుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులకు చికిత్సలు అందిస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు పరిహారం, చికిత్స పొందుతున్న వారు ఆరోగ్యవంతులయ్యే వరకు ఆర్థిక సమస్యలు లేకుండా పరిష్కారం కోసం కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష మాట్లాడుతూ పాదయాత్రలు ప్రాణాలతో చెలగాటమాడేలా ఉండరాదని ఆయన ఎద్దేవా చేశారు. పరిహారం చెల్లింపులో దాటవేత చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. భాదితులకు అన్ని విధాలుగా ప్రభుత్వం సంబంధిత వ్యక్తులు ఆదుకోవాలని లేని పక్షంలో ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు, మధుకర్‌రెడ్డి, సర్పంచ్ అచ్చన జంగయ్య, వైస్ ఎంపిపి కొడవకంటి శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మస్కు నరసింహా, మోటి శ్రీశైలం, బుచ్చిరెడ్డి, గజ్జి రామకృష్ణ, సంపత్‌కుమార్, బిజెపి మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్, మాజీ సర్పంచ్ ఆర్. విజయ్‌కుమార్, నడికుడి కృష్ణ పాల్గొన్నారు.



గునగల్ చౌరస్తాలో ఆందోళన వ్యక్తం చేస్తున్న బిజెపి, కాంగ్రెస్ నాయకులు

# అయ్యప్పకొండ శివాలయంలో శివలింగ ప్రతిష్ట మహోత్సవాలు

### -ఫిబ్రవరి 7నుండి 9వరకు ఉత్సవాలు
### -భక్తులకు అనుగుణంగా ఆలయ నిర్మాణం
### -ఆలయ నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాసులు

**ఆమనగల్లు, ఫిబ్రవరి01, ప్రభాతవార్త:**
ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా శివాలయం నిర్మించారు. పనులు పూర్తి కావడంతో ఫిబ్రవరి7 నుండి 9వరకు శివాలయంలో శివలింగ ప్రతిష్టాపనోత్సవాలు జరుపుతున్నారు. పట్టణానికి చెందిన శివభక్తుడు రేగట్టి శ్రీనివాసులు అలియాస్ సహారా శ్రీనివాస్ స్వంతంగా శివాలయాన్ని నిర్మించారు. పనులు పూర్తి కావడంతో మూడు రోజుల పాటు నూతన ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు, పూజలు, హోమాలు నిర్వహించి ఆలయాన్ని ప్రారంభోత్సవం జరుపనున్నట్లు దాత రేగట్టి శ్రీనివాస్ తెలిపారు. లక్షల రూపాయలు వెచ్చించి అయ్యప్పకొండ దక్షిణ మార్గంలో శివపార్వతుల విగ్రహం ఎదురుగా శివాలయాన్ని నిర్మించారు. ఆలయంలో గణపతి, భవాని, రామలింగేశ్వరస్వామి, నంది, వీరభద్రస్వామి, నాగులు, ధ్వజస్థంభ, శిఖర, బలిపీఠం ప్రతిష్టించనున్నారు. ఆలయ పనులు పూర్తి కావడంతో విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ముహుర్తం ఖరారు చేశారు. ఈమేరకు ఫిబ్రవరి 7 నుండి 9వరకు మూడు రోజుల వరకు నిర్వహించే కార్యక్రమాలను నిర్మాణ దాత రేగట్టి శ్రీనివాస్ వివరించారు. ఫిబ్రవరి 7 మొదటిరోజు మంగళవారం ఉదయం మహాగణపతి, శైవపుణ్యాహవాచనము, పంచకలశారధన, అఖండ దీపారాధన, అఖండ భజనలు ఉంటాయన్నారు. ఫిబ్రవరి 8 రెండవ రోజు బుధవారం స్థాపిత మండప ఆరాధనలు, హోమాలు, ధాన్యాధివాసం, హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదవితరణ, భజనలు, ఫిబ్రవరి 9 గురువారం శిలాసంస్కారం, పీఠ సంస్కారం, విగ్రహ ధ్వజ ప్రతిష్టాపనలు, ప్రాణ ప్రతిష్ట, శాంతి కళ్యాణం, పూర్ణాహుతి, హారతి తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సహార శ్రీనివాస్ తెలిపారు.



శివస్వాములతో కలిసి కరపత్రం ఆవిష్కరిస్తున్న రేగట్టి సహారా శ్రీనివాస్

**కరపత్రం ఆవిష్కరణ....**

ఆమనగల్లు పట్టణ సమీపంలోని అయ్యప్పకొండ వద్ద నూతనంగా నిర్మించిన శివాలయ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమ వివరాల కరపత్రంను బుధవారం ఆలయ నిర్మాణదాత రేగట్టి శ్రీనివాస్ అలియాస్ సహారా శ్రీనివాస్ ఆధ్వర్యంలో శివస్వాముల బృందం ఆవిష్కరించారు. నూతన ఆలయం ఎదురుగా స్వాములు కరపత్రాలను ఆవిష్కరించి విడుదల చేశారు. కార్యక్రమంలో మల్లిఖార్జునస్వామి, శివస్వాములు వెంకట్, పద్మ ప్రశాంత్, దుర్గ ప్రసాద్, జెజ్జాయిల అంజి, చెన్నంశెట్టి మహేశ్, అనిల్‌చరణ్, గజ్జె నరేశ్‌గౌడ్, గుండె యాదయ్య గౌడ్, జంగయ్య, శివకుమార్, మహేశ్, సిద్దు, టోని, సత్యం, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

# ఇరవై ఏళ్ల నుంచి ఒక లెక్క! ఇప్పటి నుంచి ఒక లెక్క!



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి

-మల్‌రెడ్డి రంగారెడ్డికి మాస్ వార్నింగ్ ఇచ్చిన మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి
-యాత్రకు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకే ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడు
-ఇంకోసారి ఎమ్మెల్యే, నాయకులపై అడ్డగోలుగా మాట్లాడితే ఖబడ్దార్

**ఇబ్రహీంపట్నం,పిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఇరవై ఎళ్ల నుంచి ఒక లెక్క... ఇప్పటి నుంచి ఒక లెక్క...అంటూ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి బుధవారం మంచాల మండలం రంగాపూర్ గ్రామంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్‌రెడ్డి రంగారెడ్డికి మాస్ వార్నింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడ్డమల్లాయగూడంలో తన పాదయాత్ర జరుగుతుండగా ఆదే గ్రామానికి చెందిన వ్యక్తి మద్యం సేవించి ట్రాక్టర్‌తో దూసుక రావడంతో జరిగిన ప్రమాదం దురదృష్టకరమని భాదిత కుటుంబాలకు తన ప్రఘాడ సానుభూతి తెతిపారు. ఈ ప్రమాదంలో అదే గ్రామానికి చెందిన నెర్రె జంగయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరిణించడం చాలా భాదాకరమని,జంగయ్య కుటుంభానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ట్రాక్టర్ ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబానికి దైర్యాన్ని ఇవ్వాలి కాని ఇష్టమొచ్చినట్లు మానవత్వం లేకుండా మాట్లాడుతూ శవరాజకీయాలు చేస్తున్నాడని కాంగ్రెస్ నేత మల్‌రెడ్డి రంగారెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు.ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధికి,ప్రగతి నివేదన యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతుంటే కడుపు మండి ఏదిపడితే అది మాట్లాడితే ఖబర్దార్ అంటూ రంగారెడ్డిపై ఫైర్ అయ్యారు.

**- ప్రగతి నివేదన యాత్రలో భాగంగా 11వ రోజు**

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ రెడ్డి చెపట్టిన ప్రగతి నివేదన పాదయాత్ర 11వ రోజు బుదవవారం మంచాల మండలం రంగాపూర్ గ్రామానికి చేరుకుంది. గ్రామంలోని ప్రతి కాలనికి,గడప గడపకు తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు,ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను వివరించారు.ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఇప్పుడున్న తరగతి గదులు సరిపోవడం లేదని మరో నాలుగు తరగతి గదులు కావాలని విద్యార్థులు అడగ్గా వెంటనే విద్యాశాఖ మంత్రి సబితారెడ్డితో ఫోన్‌లో మాట్లాడారు. దీనిపై సానుకూలంగా స్పందిన మంత్రి పాఠశాలకు కావలసిన నాలుగు అదనపు తరగతి గదులను నిర్మించేల చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. పాదయాత్రలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్పుల చంద్రయ్య, పార్టీ మండల అధ్యక్షులు చీరాల రమేష్,ఎంపిపి నర్మదాలచ్చిరాం,పిఎసిఎస్ చైర్మన్ పుల్లారెడ్డి,వైస్ చైర్మన్ యాదయ్య,ప్రదాన కార్యదర్శి బహుదూర్,వార్డు సభ్యులు కావ్య,యాదగిరి,ఏఎంసి డైరెక్టర్లు జానిపాష,నారి యాదయ్య, పావని,నాయకులు సికిందర్,రవి,బిఆర్ఎస్ యువజన విభాగం మండల నాయకులు బద్రీనాథ్ గుప్త,కరుణాకర్,ప్రభాకర్ బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# షాబాద్ మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
షాబాద్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని, మండలంలో పలు పథకాల కింద అభివృద్ధి పనులకు కొత్తగా రూ.11కోట్ల70లక్షల నిధులు మంజూరయ్యాయని జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం షాబాద్‌లో ఆయా గ్రామాల సర్పంచులకు ప్రొసిడింగ్‌లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీ గడ్డం రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిల సహకారంతో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలకు కొత్తగా నిధులు మంజూరయ్యాయన్నారు. గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, మురుగు కాల్వలు, ప్రహరీ గోడ నిర్మాణాలు అత్యవసర పనుల కోసం ఈ నిధులు ఎన్‌ఆర్‌ఈజీఎస్, హెచ్‌ఎండీఏ, సీఎం ప్రత్యేక నిధులు, ఎమ్మెల్యే ప్రత్యేక నిధులు, జిల్లా పరిషత్ నిధులు అందయన్నారు. మండలంలో 41 గ్రామపంచాయతీల పరిధిలోని 61 హ్యాబిటేషన్‌లన్నింటికి నిధులు అందేటట్లుగా చూస్తామన్నారు. మండలాన్ని జిల్లాలోనే ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు దర్శన్, మంగమ్మ, నాయకులు రాజేందర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, బల్వంత్‌రెడ్డి, రాందేవ్, రాజేందర్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



ప్రొసిడింగ్‌లను అందజేస్తున్న జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి

**బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు**

జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దవీడు గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

## ఈఎంఆర్ఐ సేవలు మెరుగైనవి



మేడ్చల్‌లో అంబులెన్స్‌ల వాహనాలను తనిఖీ చేస్తున్న ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్

**మేడ్చల్, ఫిబ్రవరి 1. ప్రభాతవార్త :**
ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ అందిస్తున్న సేవలు ఎంతో మెరుగైనవని ఆ సంస్థ ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్ జాన్ షాహిద్ అన్నాడు. మేడ్చల్ పట్టణ కేంద్రంలో నడుస్తున్న 108,102 అంబులెన్స్ వాహనాల సేవలతో పాటు 1962 పశు ఆరోగ్య సేవ, ఫస్ట్ రెస్పాండర్ వాహనాలను మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం షాహిద్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంబులెన్స్‌ల పనితీరు, రికార్డులు, పరికరాలను పరిశీలించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం అత్యవసర అంబులెన్స్ సేవలను అందించడమే కాకుండా పశువులకు వైద్య సేవలు అందించడానికి సంచార వాహనాల ద్వారా వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరాడు. ఈ కార్యక్రమంలో సంస్థ మేడ్చల్ జిల్లా కో ఆర్డీనేటర్ సతీష్, అంబులెన్స్ వాహనాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీ ...సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

**మొయినాబాద, పిబ్రవరి 1, ప్రభాతవార్త :**
రెండు ద్విచక్ర వాహణాలు ఢీ కోట్టుకోవడంతో నగరానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన మొయినాబాద్ మండల పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుంది. ఎస్ఐ లింగనాయక్ తెలిపిన వివరాల ప్రకారం మండంలోని రెడ్డిపల్లి గ్రామ సమీపంలో శంకర్‌పల్లి నుండి మంగళవారం 31 జనవరి 2023 న దాదాపు రాత్రి 8:30 ప్రాంతములో దయానంద్ (44) తండ్రి రాజు, వృత్తి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి నివాసం బాపునగర్ లంగరౌస్‌కు చెందిన వ్యక్తి, ద్విచక్ర వాహణం, బైక్ నెం ఎ.పి 07 ఎవి.2935 పై శంకర్‌పల్లి నుండి వస్తూఉండగా మరో ద్విచక్రవాణం, రెడ్డిపల్లి నుండి ఎపి.09.సియూ 8969 గల దానిపై దేవరంపల్లి మధు, తండ్రి స్వామి రెడ్డిపల్లి గ్రామ సమీపంలో రెండు ద్విచక్రవాణాలు ఎదురెదురుగా వచ్చి ఒక్కదానిక మరోక్కటి ఢీ కోట్టడంతో దయాణంద్ అక్కడికక్కడే మృత్తి చెందాడని తెలిపారు, మధుకు తీవ్ర గాయాలయ్యాయి, ఇట్టివిషయం పై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మున్సిపల్ కార్మికులకు రూ.24 వేలు జీతం ఇవ్వాలి

### రేపటి ఛలో హైద్రాబాద్‌కు తరలిరావాలి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:** బడ్జెట్ సమావేశాల్లో మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలనే డిమాండ్‌తో ఈనెల 3న తలపెట్టిన ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మేడ్చల్ జిల్లా ఎఐటియుసి కార్యదర్శి కె.జయచంద్ర పిలుపునిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.24 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 11వ సిఆర్‌సీ కాలపరిమితి ముగిసిందని 12వ పిఆర్‌సీ వేతన సవరణ మొదలుపెట్టాలని ఆయన పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పురపాలక సంఘాలు, కార్పొరేషన్లలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు రూ.24 వేలు వేతనాలు చెల్లించేవిధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. ఒడిశాలో సీఎం నవీన్‌పట్నాయక్ గత సంవత్సరం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది 57 వేల మంది కార్మికులను పర్మనెంట్ చేస్తూ గెజిట్ విడుదల చేశారని తెలిపారు. సీఎం కేసీఆర్ బడ్జెట్ సమావేశాల్లో కార్మికులకు వేతనాలు పెంచే విధంగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు.

## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన మనోహర్‌రెడ్డి

**దోమ.పిబ్రవరి 1 ప్రభాతవార్త :**
దోమ మండల కేంద్రానికి చెందిన దోమ ప్రాథమికోన్నత పాఠశాల చైర్మెన్ గౌస్ దోమ,తిమాయపల్లి,ఉట్‌పల్లి గ్రామాల మద్యలో ఉన్న బిటి రోడ్డుపై బైక్‌పై వస్తుండగా ఇటీవల రోడ్డుప్రమాదానికి గురైనారు.దింతో విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యనిమనోహర్‌రెడ్డి బుదవారం నాడు తమ ఇంటికి వెళ్లి గౌస్ పరామర్శించారు.ఆరోగ్య పరిస్తితిపై అడిగి తెలుసుకున్నారు.ఆరోగ్యంపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్,రాంలాల్,బంగ్లవెంకటయ్య,పాల్గొన్నారు.



గౌస్‌ను పరామర్శింస్తున్న చైర్మెన్ మనోహర్‌రెడ్డి.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



మల్లారెడ్డిగూడలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మల్లారెడ్డిగూడ గ్రామ సర్పంచ్ జంగయ్య తెలిపారు. బుధవారం మండల పరిధిలోని మల్లారెడ్డిగూడ గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ కళాశాల, జనరల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్లు, గ్రామస్థులు ఉన్నారు.

## పేదలకు అండగా ఉంటా

### : మాజీ ఎంపిపి వెంకటేశ్వర్లు

**యాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
నిరుపేదలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మాజీ ఎంపిపి రాచర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త పంది రాములు తల్లి మరణించడంతో దశదినకర్మ అవసరాల నిమిత్తం రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ కార్యదర్శి నర్రె శ్రీశైలం, ఎ ండి బాబర్, షాహిద్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గునగల్ తాత్కాలిక క్రీడా ఉద్యోగుల సమ్మె




తాత్కాలిక క్రీడా ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న నాయకులు

**యాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
మండలంలోని తాత్కాలిక క్రీడా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గేటు వద్ద బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు భాదితులు మాట్లాడుతూ నెలలో 28 రోజులు పనిదినాలు కల్పించాలని, సరైన సమయానికి జీతాలు అందించాలని, పనికి తగిన జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాములు, సత్యనారాయణ, యాదయ్య, మల్లేష్, కృష్ణ, శ్రీకాంత్, శివుడు, యాదయ్య, తిరుమల, అలివేలు, జంగమ్మ, పోచమ్మ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంపూర్ణ వికాసమే లక్ష్యం

### - సదా వెంకట్‌రెడ్డి

**యాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
గ్రామీణ విద్యార్థుల సంక్షేమ వికాసమే లక్ష్యంగా 2008 నుండి జిఎస్ఎఫ్ కార్యక్రమాలు వినోభానగర్‌లో కుటీర్ కేంద్రంగా సాగుతుండగా సాధన కుటీర్‌లోని పురాతన కట్టడాలను అక్రమంగా కూల్చివేతపై మున్సిపల్ కమీషనర్‌కు జాతీయ మైనార్టీ కమీషన్ నోటీసులు అందజేసింది. 2022, ఫిబ్రవరి 28న మున్సిపల్ కమీషనర్ ఎలాంటి ముందస్తు నోటీస్ ఇవ్వకుండా గ్రామీణ విద్యార్థులకు శిక్షణా శిబిరాలు నిర్వహించే కట్టడాలను అక్రమంగా కూల్చివేయడంతో నిర్వాహకులు లోకాయుక్తను ఆశ్రయించారు. మున్సిపాలిటీ వారు తమ అనుమతి లేకుండా అక్కడ ఎలాంటి కూల్చివేతలు చేపట్టరాదని నోటీసులు అందజేశారు. అంతేకాక జిఎస్ఎఫ్ శిక్షణా శిబిరాల్లోని ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులు మైనార్టీ కమీషన్‌ను సంప్రదించి ఫిర్యాధు చేశారు. ప్రతిభావంతులైన పేదరికంలోని విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. స్వచ్ఛంధ సంస్థలకు అండగా ఉండాల్సిన చోట ఇలాంటి చర్యలపై తగిన చర్యలు తీసుకుని తమ లాంటి అనేక మంది నిరుపేద విద్యార్థులకు న్యాయం చేయాలని పలువురు విద్యార్థులు ఫిర్యాధు చేశారు.

## పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తా : చైర్మన్

### -కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమిపూజ : కౌన్సిలర్



**నాగారం ఫిబ్రవరి 1,ప్రభాతవార్త :**
పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేయడంలో ముందు ఉంటానని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు.మున్సిపాలిటీ పరిధిలోని 4వ. వార్డు ఆర్‌ఎల్ నగర్ ,భరత్ నగర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు కౌన్సిలర్‌తో కలిసి చైర్మన్ చంద్రారెడ్డి భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మి,వేణుగోపాల్, అన్నం రాజు,శ్రీనివాస్,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Hon'ble I Additional Junior Civil Judge cum V Metropolitan Magistrate, Medchal-Malkajgiri :
At L.B. Nagar
I.A.No. of 2023
In
O.S.No. 2649 of 2022
Between:
Smt. Kaleru Lalitha ...Petitioner/Plaintiff
AND
1. Mandal Revenue Officer, Keesara, Malkajgiri, Medchal District, Telangana
2. All Concerned ...Respondents/Defendants
**NOTICE**
To,
All Concerned
Sir/Madam,
Please take notice that the Plaintiff had filed suit for Declaration as legal Heir of Late Sri Manta Chandraiah and Late Smt. Alivelu Mangamma so as to enable her to avail Locker facility by getting it transfer from his father name with Union Bank of India, Ghatkesar Branch, Ranga Reddy District to her name against the Respondents/Defendants and the same is posted on 20.02.2023 for your appearance at 10.30 A.M. either in person or through an Advocate, failing which you will be set exparte and the case will be decided on merits in your absence.
BY ORDER OF THE COURT
Sd/- M/S P. ARUNA, K. PRAVEENA REDDY
Advocates
#17-1-391/S/223, Sri Sai Residency, Singareni Officers Colony, Saidabad, Hyderabad-500059.
Cell: 9848814687, 9182709229

IN THE COURT OF THE HON'BLE I ADDL.JUNIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI: AT: MALKAJGIRI
O.S.NO.708 OF 2021
Between:
B.Srinivasulu ...Plaintiff
AND
ELLURI NAMRATHA ...Defendant
To,
ELLURI NAMRATHA, W/o. E.Yadaiah, Aged: 55 Years, Occ: House Wife, R/o.H.No.1-7, Cheriyal Village, Keesara Mandal, Ranga Reddy Dist.
Take Notice that the Plaintiff filed above suit to declare the Plaintiff as exclusive owners of the Schedule Property and other reliefs. Therefore you are requested to appear on 15.02.2023 at 10.30A.M. before the Hon'ble I Addl.Junior Civil Judge, Medchal Malkajgiri, Malkajgiri, in Person or by an Advocate duly instructed. If you fail to appear the matter will be heard and determined in accordance with law.
(BY ORDER OF THE COURT)
Sd/-M/S.GIRI KIRSHNA
Advocate
Counsel for Plaintiff
HIG-I, Block No.2, Flat No.2, Bagh Lingampally, Hyderabad 500 044.
Mobile:9440009017

## అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న దేవేందర్

**షాబాద్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
అంగన్‌వాడీలను ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ తెలిపారు. బుధవారం షాబాద్‌లో అంగన్‌వాడీ టీచర్లతో సమావేశంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాష్ట్రంలో గత 40 సంవత్సరాల నుండి ఐసీడీఎస్‌లో 70వేల మంది అంగన్‌వాడీ టీచర్లు పనిచేస్తున్నారని వారికి ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు లేవని, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్ సౌకర్యాలు లేవని ఇలాంటి అనేక సమస్యలతో అంగన్‌వాడీలు కొట్టుమిట్టులాడుతున్నారని ప్రభుత్వం మార్చిలోగా సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో మార్చిలో రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు తదితరులు ఉన్నారు.

## ముగిసిన అయ్యవారిగూడ ప్రీమియర్ లీగ్ పోటీలు



అయ్యవారిగూడ ప్రీమియర్ లీగ్ పోటీలో గెలుపొందిన టీమ్

**యాచారం, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త**
మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామ సర్పంచ్ నేనావత్ గంగా లచ్చిరాంనాయక్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అయ్యవారిగూడ ప్రీమియర్ లీగ్ పోటీలు బుధవారం ముగిశాయి. గ్రామానికి చెందిన నాలుగు క్రికెట్ టీమ్‌లు పోటీ పడగా గ్రామానికి చెందిన ఇండియన్ టీం ప్రథమ బహుమతి రూ. 20116, రాయల్ ఛాలెంజర్స్ టీం ద్వితీయ బహుమతి రూ. 15116ను గెలుపొందాయి. ఈ టోర్నమెంట్‌లో ఆర్గనైజర్స్ నరసింహ, శ్రీనివాస్, కరుణాకర్‌రెడ్డి, వెంకటేష్, రామకృష్ణయాదవ్, మండలి గోపాల్, వనం కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా సర్కారీ పాఠశాలల అభివృద్ధి

### -భవనాల పనుల పరిశీలన



ఘట్‌కేసర్ జడ్పీహైస్కూల్‌లో పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ పావనియాదవ్, వైస్‌చైర్మన్ మాధవరెడ్డి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న మనబస్తీ-మనబడి కార్యక్రమం పనులను బుధవారం ఆమె వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి పరిశీలించారు. మున్సిపాలిటీలోని 7 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేసి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను కల్పించేవిధంగా ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు చేపట్టిందన్నారు. రెండు పాఠశాలల్లో శిథిలావస్థలో ఉన్న భవనాలను తొలగించి నూతన తరగతి గదుల నిర్మాణం చేపట్టడంతో ఆమె నిర్మాణ పనులను పరిశీలించి ప్రగతిపై ఆరా తీశారు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో మున్సిపల్‌లో ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్నామని ఆమె తెలిపారు. పాఠశాల పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని చైర్‌పర్సన్ కాంట్రాక్టర్ కందకట్ల మాధవరెడ్డికి సూచించారు. ప్రధానోపాధ్యాయులు కె.పాపిరెడ్డి, అనిత, వర్క్ఇన్‌స్పెక్టర్ రాకేశ్, మాజీ వార్డుసభ్యులు ఎండి.రహీముద్దిన్ తదితరులు ఉన్నారు.

## దేవాలయ నిర్మాణానికి స్వాతిగౌడ్ విరాళం



మహంకాళీ దేవాలయ నిర్మాణానికి చందా అందజేస్తున్న వార్డుసభ్యురాలు స్వాతి వేగానంద్‌గౌడ్

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ అనుబంధ గ్రామం మక్తాలో నూతనంగా నిర్మించనున్న మహాంకాళీ అమ్మవారి దేవాలయానికి 5వ వార్డుసభ్యురాలు కుర్ర స్వాతి వేగానంద్‌గౌడ్ రూ.50 వేలు విరాళంగా అందజేశారు. గ్రామంలో నిర్మించ తలపెట్టిన అమ్మవారి దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తామని దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. ఆలయ కమిటీ నాయకులు బైరు పాండుగౌడ్, ముంత జంగయ్య, చింతపంటి రాములు వార్డుసభ్యురాలు నివాసానికి రాగా వారి ఆమె విరాళం అందజేశారు.

## సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో సత్తా చాటిన మరికల్ విద్యార్థులు

**చౌడాపూర్ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :** కేరళ రాష్ట్ర, త్రిశూర్ పట్టణంలో నిర్వహించిన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్‌లో భాగంగా జనవరి27 నుంచి 31 వరకు జరిగిన ప్రదర్శనలో తెలంగాణ రాష్ట్ర తరపున పాల్గొన్న మండల పరిధిలోని మరికల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రామ్ చరణ్ మరియు శివ సాయి పాల్గొని, సైన్సు ఉపాధ్యాయుడు జి.రవి కుమార్ సహకారంతో కాలుష్యం మరియు ఇంధన వనరుల ధరల పెరుగుదల= ప్రత్యామ్నాయంగా నీటిని ఇందనంగా కూడా వాడవచ్చని నిరూపించారు. సైన్స్ ఫెయిర్‌లో పాల్గొని అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతిని కేరళ ప్రముఖులు జీవన్ బాబు, మరియు శివం కుట్టి మంత్రుల చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. బహుమతి పొందిన విద్యార్థులను, సహకరించిన ఉపాధ్యాయుడు రవి కుమార్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సరస్వతి మరియు ఉపాధ్యాయులు బృందం అభినందించారు. మార్చిలో జరిగే జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్‌లో కూడా విద్యార్థులు పాల్గొంటారని సరస్వతి తెలిపింది.



# కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**-టోర్నీలో తాండూరు నియోజకవర్గం వ్యాప్తంగా పాల్గొన్న క్రీడాకారులు**
**-గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే టోర్నమెంట్ నిర్వహణ : శుభప్రద్ పటేల్**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ అన్నారు. యాలాల మండలం లక్ష్మీనారాయణ పూర్ సహారా గ్రౌండ్‌లో సిఎం కెసిఆర్ జన్మదినం సందర్భంగా శుభప్రద్ పటేల్ యువసేన ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెసిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌ను జడ్పీవైస్ చైర్మన్ విజయ్ కుమార్‌తో కలిసి శుభప్రద్ పటేల్ లాంఛనంగా ప్రారంభించారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకొని టోర్నమెంట్‌లో పాల్గొన్న ఇరు జట్లకు టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శుభప్రద్ పటేల్ క్రికెట్ ఆడి సందడి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలతో మంచి స్నేహ బంధాలు ఏర్పడడంతో పాటు మానసిక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు. ఆటల్లో గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. గ్రామీణ క్రీడాకారులను వెలికితీసేందుకు ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు శుభప్రద్ పటేల్ చెప్పారు. అటు జడ్పీవైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. సిఎం కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా కెసిఆర్ క్రికెట్ ట్రోఫీ నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. క్రీడాకారులు ఆటలో మంచి క్రమశిక్షణతో ఆడి మంచి ప్రతిభ కనబర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ మండలం ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, మంబపూర్ ఎంపిటిసి శ్రీను, తట్టెపల్లి పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజి, పెద్దేముల్ మాజీ వైస్ ఎంపిపి లక్ష్మణ్, నాయకులు ఆబేద్ చౌష్, సచిన్, శాంతప్ప, లక్ష్మణ్, సతీష్, చందు, రమేష్, సీనియర్ జర్నలిస్టులు రవి శంకర్, రామ్ చందర్, శుభప్రద్ పటేల్, యువసేన సభ్యులు భాను, కుర్వ బాలు, రాము గౌడ్, నరేష్ గౌడ్, విజయ్, హరీష్, శ్రీశైలం, శుభప్రద్ పటేల్, అభిమానులు, యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైభవంగా శివ పార్వతుల కళ్యాణం

**-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ప్రముఖులు**

**నందిగామ ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
నందిగామ మండలం బుగ్గోనిగూడలో జరిగిన శివపార్వతుల విగ్రహాప్రతిష్ట కళ్యాణమహోత్సవం బుధవారం కనుల పండువగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవానికి షాద్‌నగర్ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్, జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్, కేశంపేట ఎంపిపి వై. రవిందర్ యాదవ్, జడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఎఎం సిమాజీ చైర్మన్ నారాయణ రెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శివుడు బోలాశంకరుడుని, శివపార్వతుల కళ్యాణం చూసిన వారి జన్మధన్యమన్నారు. ఆహ్లాద ప్రదేశంలో అందంగా నిర్మించారని బుగ్గోని గూడ గ్రామస్థులను అభినందించారు. శివుని కృపవల అందరికి మంచి జరిగేలా దీవించమని వేడుకున్నట్లు చెప్పారు. ఈ వేడుకల్లో సర్పంచ్‌లు జిల్లెల వెంకట్ రెడ్డి, జెట్ట కుమార్, గోవిందు అశోక్, చెగూరు సొసైటి చైర్మన్ జి.అశోక్, మాజీ చైర్మన్ విఠల్, రంగాపూర్ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్, బుగ్గోని గూడ సర్పంచ్ బండి నీలమ్మ, ఉప సర్పంచ్ స్వరూప, నాయకులు బండి రాజు, బుగ్గ నర్సింహ్మా, బుగ్గ సాలయ్య, రెడ్డమోని శేఖర్, బండి బుచ్చయ్య, బండి రమేష్, మల్లేష్, పాండు భక్తబృందం, పాల్గొన్నారు.

**శివాలయంలో వీర్లపల్లి శంకర్ పూజలు :**
బుగ్గోని గూడలో కొలువైన స్వామిని, మహాలింగాన్ని దర్శించుకొని టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు చేశారు. శివుడు అభిషేక ప్రియుడని, ప్రతిరోజు దైవాన్ని దర్శించుకొని ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. బుగ్గోని గూడ గ్రామస్థులతో పాటు ప్రజలందరికి శివుని దీవెనలుండాలని కోరుకున్నట్లు చెప్పారు. వీర్లపల్లి వెంట కొత్తూరు. నందిగామ కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి, జంగ నర్సింలు, ఎంపిటిసిలు, కొమ్ము కృష్ణ, చంద్రాపాల్ రెడ్డి, దేపల్లే కుమార్ గౌడ్, పసుల బుచ్చయ్య, బుగ్గ శ్రవణ్ గూళ్ల రాంచెంద్రి, అనంతయ్య, శ్రీనివాస్, భాస్కర్, రాగులపల్లి, శేఖర్, బుగ్గ అనిల్, కృష్ణ, తదితరులు ఉన్నారు. మూడురోజుల పాటు జరిగిన వేడుకలతో ఆలయ పరిసర ప్రాంతం భక్తులతో కిటకిటలాడి ఆధ్యాత్మికతను సంతరించుకుంది.



బుగ్గోని గూడ శివాలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

# బీసీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలి

**- బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్‌కుమార్**



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ సంఘం నాయకలు.

**తాండూరు, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త :**
బీసీల సంక్షేమం, అభివృద్ధి కోసం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో రూ.20వేల కోట్లు కేటాయించాలని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు, తాండూరు నియోజకవర్గ కన్వీనర్ కందుకూరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ సంక్షేమం కోసం 2017లో బీసీ ప్రజాప్రతినిధులతో సీఎం కేసీఆర్ మూడు రోజులు చర్చించి 210 తీర్మానాలకు ఆమోదం తెలిపారని గుర్తు చేశారు. కానీ నేటి వరకు అమలుకాకపోవడం చాలా విచారకరమని అన్నారు. బీసీ సంక్షేమం కోసం 210 తీర్మానాలను వెంటనే అమలు చేయాలని, తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల సంక్షేమానికి రూ.20 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బీసీ కార్పోరేషనన సబ్సిడి రుణాల కోసం రూ.4వేల కోట్లు కేటాయించాలని కోరారు. విదేశీ విద్య కోసం గత ఏడాది రూ.60వేల కోట్లు కేటాయించారని, అవి ఏమూలన సరిపోవడం లేదని అన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో రూ. 300కోట్లకు పెచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 271 గురుకుల పాఠశాలలు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, గురుకుల పాఠశాలల అధునిక బవనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ షుకూర్, జిల్లా నాయకులు గడ్డం వెంకటేష్, నాయకులు లక్ష్మణచారి, నరేందర్, బసంత్‌కుమర్, బోయ రాధాకృష్ణ, బస్వరాజ్, యువనాయకులు రాము, జుంటుపల్లి వెంకట్, శ్రీనివాస్, అజిత్ ఠాకూర్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా ఎమ్మెల్యే బరిలో ఉంటాం

**- 9న కార్యకర్తల సమావేశంతో నిర్ణయం తీసుకుంటాం**
**-గత ఎన్నికల్లో ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి గెలుపుకు కృషి చేశాం**
**-ఈ సారి మాత్రం ఎమ్మెల్యే టికెట్ తమకే ఇవ్వాలి**
**: మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి**

**కొడంగల్ రూరల్, ఫిబ్రవరి 1 (ప్రభాతవార్త):**
ఈ సారి రాబోయే ఎన్నికల్లో కచ్చితంగా ఎమ్మెల్యే బరిలో ఉంటూ పోటీ చేస్తామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి అన్నారు. ఈ నెల 9న కార్యకర్తల సమావేశంతో నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. బుధవారం కొడంగల్ పట్టణ శివారులో కొనసాగుతున్న డబుల్ బెడ్ రూం ఇళ్లను ఆయన పరిశీలించారు. పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, ఇంజనీర్‌కు సూచించారు. గతంలో కొడంగల్‌లో రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోయిన బాధితుల కోసం తన అత్తమ్మ పార్వతమ్మ దేశ్‌ముఖ్ 3 ఎకరాల 2 గుంటల భూమిని అందించడం జరిగిందని తెలిపారు. ఇళ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత తమ అనుమతి లేకుండా ఎవరైనా ఇళ్ల ప్రారంభోత్సవం చేయరాదన్నారు. అనంతరం విలేకరులు ఈ సారి ఎమ్మెల్యేగా పోటీ చేస్తారా అడగగా కచ్చితంగా పోటీ చేస్తామన్నారు. గత ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డికి ఒక్కసారి అవకాశం కల్పించాలనే సూచనతో నరేందర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేశామన్నారు. కానీ ఈ సారి వెనక్కు తగ్గేదే లేదని, తన వయస్సు పైబడటంతో తాను రాజకీయ సలహాదారుడిగా ఉంటానే తప్ప పోటీ చేసేది లేదన్నారు. తన కుమారుడు, కొడంగల్ మున్సిపల్ చైర్మెన్ జగదీశ్వర్‌రెడ్డి రాబోయే ఎన్నికల్లో పోటీ చేస్తారని తెలిపారు. ఈ సారి కూడా టికెట్ తనకే వస్తుందని, ఎమ్మెల్యే బరిలో తానే ఉంటానని స్థానిక ఎమ్మెల్యే ప్రచారం చేసుకోవడం సరైంది కాదన్నారు. ఈ విషయంపై పార్టీ అధిష్టానం దృష్టి సారించి ఈ సారి ఎమ్మెల్యే టికెట్ తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జయతీర్థచారి, మాఫీ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచిస్తున్న మాజీ ఎమ్మెల్యే

## విద్యాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

**పెద్దేముల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
విద్యాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. మన ఊరు మన బడి కార్యాక్రమంలో భాగంగా బుదవారం పెద్దేముల్ మండలం కందనెల్లి ప్రాథమిక పాఠశాలలో రూ.14.81 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే భాధ్యత ప్రతి ఉపాధ్యాయునిపై ఉందని గుర్తుచేశారు. పాఠశాలలలో మౌళిక వసతుల కల్పనకు తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తోందని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశంలో ఎక్కడలేని విధంగా మన ఊరు మన బడి కార్యాక్రమంలో పాఠశాలలకు అత్యధిక నిధులు మంజూరు చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదేనని అన్నారు. పాఠశాలలో వాటర్ ఫిల్టర్ కావాలని సర్పంచ్, ఉపాధ్యాయులు అడుగగా మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ రాజుగౌడ్, యంపిపి టి.అనురాధరమేష్, వైస్ యంపిపి మధులత శ్రీనివాస్, సర్పంచ్ టి.మోహన్‌రెడ్డి, పెద్దేముల్ సొసైటి చైర్మెన్ ద్యావరి విష్ణువర్ధన్‌రెడ్డి, మండల విద్యాదికారి వెంకటయ్య గౌడ్, యంపిటిసిల ఫోరం రాష్ట్ర ఉపాద్యాక్షుడు వెంకటేష్‌చారీ, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి,

యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుక్మాపూర్ రమేష్, జితేందర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వారిజ, ఉపాధ్యాయులు ప్రమోద్, రాధిక, భారతి, మణి, సరోజా, దీప్తి, ఎస్ఎంసి చైర్మెన్ భూమె నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## అవుశాపూర్‌లో కంటి వెలుగు వైద్య శిబిరం ప్రారంభం



అవుశాపూర్‌లో కంటి వెలుగు వైద్య శిబిరంలో పాల్గొన్న ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వై. కావేరి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
మండలంలోని అవుశాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, ముద్దం రాధ, డాక్టర్ సౌమ్య, కో ఆప్షన్ సభ్యుడు నర్సింహ గౌడ్, జయశ్రీ, నాయకులు ఏనుగు మశ్చేందర్ రెడ్డి, సాయిలు, వామన్ రెడ్డి, దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య



పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య.

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 1 ప్రభాతవార్త:**
రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని కంటి బాధితులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ ఎస్టీ కమ్యూనిటీ హాలులో బుధవారం కంటి వెలుగు వైద్య శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అంధత్వ నివారణకు ప్రభుత్వం చేపట్టిన మంచి కార్యక్రమాన్ని ప్రజలు వైద్య శిబిరానికి విచ్చేసి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ ఎ. సురేశ్, ఏఈ. నరేశ్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ నర్సింహులు, కంటి వైద్య నిపుణులు శ్రీనివాసులు, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఎన్. శేఖర్ ముదిరాజ్, నాయకులు బోయపల్లి సత్తిరెడ్డి, కేఎం. రెడ్డి, అబ్బువతి నర్సింహ, బి. రాజేశ్వర్ రెడ్డి, తిలక్, నల్లవెల్లి మురళి, గాంధారి నవీన్, సంతోశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దాదాపూర్‌లో శివాజీ విగ్రహం ఏర్పాటుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ క్రిష్ణ

**దోమ ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని దాదాపూర్ గ్రామంలో శివాజీ విగ్రహం ఏర్పాటుకు బుదవారం నాడు గ్రామ సర్పంచ్ క్రిష్ణ ఆద్వర్యములో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... రాజకీయాలకు అతీతంగా చత్రపతి శివాజీ విగ్రహం ప్రతిష్టాపన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శివాజీ సైనిక కుటుంబంలో పుట్టి మహా చక్రవర్తిగా కీర్తి ప్రతిష్టలు సాదించారని ఓటమి ఎరుగని మహావిరుడని అన్నారు. గ్రామములోని ప్రజలందరు విగ్రహం ఏర్పాటుకు అందరు కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమములో యంపిటిసినర్సిములు, గ్రామస్తులు ప్రకాశ్‌రెడ్డి, కుర్వ వెంకటయ్య, బసన్నగౌడ్, కమ్మరి యాదగిరి చారి, బాలయ్య, రాములు గౌడ్, రాఘవెందర్‌గౌడ్, గపార్, గురదాస్, అంజిలయ్య, దస్తయ్య, శివకుమార్, రమేశ్. తదితరులు పాల్గోన్నారు.

## 40వ పాదుకా పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే



పూజా కార్యక్రమంలో మహేశ్‌రెడ్డి.

**దోమ. ఫిబ్రవరి 1 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని దాదాపూర్ గ్రామ శివారులో ఉన్న శ్రీశ్రీశ్రీ అచల గురవు అంజిలయ్య స్వామి 40 వ పాదుకా పూజా కార్యక్రమం జరుగుతున్నాయి. ఈ సందర్భంగా పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఒక్కరుదేవాలయాలను సందర్శించుకొని మనశ్శాంతి పొందాలని సూచించారు. ఈ సందర్భముగ దేవాలయంన వారుశాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి నాగిరెడ్డి, మండల రైతుసంఘం అద్యక్షులులక్ష్మయ్య, దోమ సర్పంచ్ రాజిరెడ్డి, గుండాల్ సినియర్ నాయకులు జగత్‌రెడ్డి, ప్రబాకర్‌రెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## ఆలంపల్లి దర్గాలో పూజలు చేసిన జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి



ఆలంపల్లి దర్గా వద్ద ప్రార్థనలు చేసిన జడ్పీ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**వికారాబాద్, ఫిబ్రవరి 01, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి హజ్రత్ అలం షహీద్ రహ్మతుల్లః హుస్సేన్ దర్గా వద్ద మైనారిటీ నాయకులతో కలిసి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పి.సునీతారెడ్డి బుధవారం సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన భాగం రాష్ట్ర నాయకులు వడ్ల నందు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రామచంద్రారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, పీఏసీస్ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, సిద్దలూరు గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, మైనార్టీ నాయకులు జహంగీర్, సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

### -ఆదిభట్ల ఎస్ఐ టి.రవికుమార్

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 1, ప్రభాతవార్త:**
సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రతీ ఒక్కరు అవగాహన పెంపొందించుకునే అవసరం ఎంతైనా ఉందని ఆదిభట్ల ఎస్ఐ టీ.రవికుమార్ అన్నారు. బుధవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాటట్లాడుతూ గతంలో దొంగలు ఇళ్లల్లో చోరబడి ధనం దోచుకునే వారని, ప్రస్తుతం ఆన్‌లైన్‌లో దోచుకుంటున్నారని చెప్పారు. నేటి సమాజంలో యువతలో ఆన్‌లైన్ వాడకం పెరిగిందని దీంతో అనవసరమైన ఆప్‌లు డౌన్‌లోడ్ చెసుకోని మోసపోతున్నారని అన్నారు. ప్రస్తుతం సైబర్‌క్రైమ్‌లో జరుగుతున్న సంఘటనలను విద్యార్థులకు ఉదాహారణ ద్వార అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మినారాయణ, ఏఎస్ఐ శ్రీనివాస్, రాజు హెడ్‌కానిస్టేబుల్, సందీప్ కానిస్టెబుల్, కళాశాల ప్రెన్సిపాల్ రాజు, ఎజిఎం మల్లికారుర్జున్, విద్యార్థులు తదితరులున్నారు.



సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు